

‘జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే.. మంచి మెజారిటీతో గెలుస్తాం’


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




శవాల మీద రాజకీయం చేస్తున్న వైసీపీ: ఎంపీ శబరి


సంపుటి : 03 సంచిక : 253 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 27-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం

## అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

**2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యం**

ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

AI-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ

దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన



“గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మిగతా 2లో

## చంద్రబాబుకు రైతులంటే పగ: కాకాణి

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావు**

ఆదుకోవాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు

కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.

పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పత్తి కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టిపెట్టడం లేదంటూ నిలదీశారు.




కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని.. పత్తి కొనుగోళ్లపై ప్రభుత్వం దృష్టిపెట్టడం లేదంటూ నిలదీశారు. మిగతా 2లో

## రెండు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం



- ❄బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావు
- ❄పార్టీ బలోపేతంపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్‌తో చర్చలు
- ❄తెలంగాణలోనూ త్వరలో డబుల్ ఇంజిన్ సర్కార్
- ❄రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీని బలోపేతం చేయడంతోపాటు అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ పార్టీని బలోపేతం చేయడంతోపాటు అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మిగతా 2లో

### నిజామాబాద్ లో నా ఓటమి వెనుక కుట్ర ఉందో లేదో

## బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి

బీఆర్ఎస్‌కు దూరమయ్యాక కవిత కొత్త ప్రయాణం

నిజామాబాద్‌లో ‘జాగృతి జనం బాట’ కార్యక్రమం ప్రారంభం

కుట్ర చేసి తనను పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపణ

నా దారి నేను వెతుక్కుంటున్నానంటూ భావోద్వేగ వ్యాఖ్యలు

అమరవీరుల కుటుంబాలకు ఇంకా న్యాయం జరగలేదని వ్యాఖ్య

అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతానని స్పష్టీకరణ



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీకి దూరమైన తర్వాత ప్రజల్లోకి వచ్చిన ఆమె, నేడు నిజామాబాద్ కేంద్రంగా ‘జాగృతి జనం బాట’ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను కుట్రపూరితంగా పార్టీ నుంచి బయటకు పంపారని, ఇప్పుడు తన దారి తాను వెతుక్కుంటున్నానని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. “గత 20 ఏళ్లుగా కేసీఆర్ నాయకత్వంలో, బీఆర్ఎస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశాను. 27 ఏళ్ల వయసులోనే మిగతా 2లో

“హైదరాబాద్‌లో చెత్త సేకరణ, శుభ్రత విషయం కూడా నేనే చెప్పాలా.

శాఖల మధ్య సమన్వయమే ఉండదా?.. మీరెలా పని చేస్తున్నారో అర్థమవుతోందా?

హైదరాబాద్‌లో ఏ రోడ్డుపై చూసినా చెత్తే.. ఆ పరిస్థితి ఎందుకొచ్చింది?.. ఇదీ నేనే చెప్పాలా?

శాఖాధిపతులే అలసత్వంగా వ్యవహరిస్తే ఎలా?.. మెరుగైన వ్యవస్థను తీసుకురావాలి

టిమ్స్ పనులపై గతంలో చెప్పిన వివరాలే మళ్లీ చెప్తారా?.. క్షేత్రస్థాయిలో ఒక్కసారైనా తిరిగారా?

పలు శాఖలపై సమీక్షల్లో అధికారుల మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం

“హైదరాబాద్‌లో చెత్త సేకరణ, శుభ్రత విషయం కూడా నేనే చెప్పాలా. ఎటు చూసినా రోడ్లపై చెత్త కనబడుతోంది. మీకు కనబడడం లేదా.. అసలు తనిఖీలకు వెళ్తున్నారా.. క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నారా. మీ తీరు ఇకనైనా మార్చుకోండి.. చెత్త నిర్వహణపై తక్షణమే చర్యలు చేపట్టండి. మెరుగైన వ్యవస్థను రూపొందించండి.

రోడ్లపై చెత్త కనబడితే చర్యలు తప్పవు”“రెండు శాఖల మధ్య సమన్వయం చేసుకోవాలని, కలిసి పనిచేయాలని కూడా నేను చెప్పాలా. అది మీకు తెలియదా. సమీక్షకు వచ్చేటప్పుడు గతంలో ఇచ్చిన నివేదికలనే మళ్లీ తీసుకొస్తారా. ఇదా మీ పనితనం. కీలక అధికారులు వ్యవహరించేది ఇలాగేనా. ఇకనైనా సమన్వయంతో వ్యవహరించి.. పనులు త్వరితగతిన పూర్తి చేయండి”

మునిసిపల్, వైద్య-ఆరోగ్య, ఆర్ అండ్ బీతోపాటు మరో రెండు, మూడు శాఖలపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహించారు.

ఆ సమయంలోనే అధికారులు వ్యవహరిస్తున్న తీరు, ఆయాశాఖల్లో అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది.

# మీరు మారరా?

**హైదరాబాద్‌లో చెత్త కనబడకూడదు!**

**ఎటు చూసినా రోడ్లపై చెత్త కనబడుతోంది.**

**మీకు కనబడడం లేదా.. అసలు తనిఖీలకు వెళ్తున్నారా..**

**‘రెండు శాఖల మధ్య సమన్వయం చేసుకోవాలి**




హైదరాబాద్‌లో నిర్మిస్తున్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సమీక్షలో ఇచ్చిన నివేదికనే మళ్లీ ఇచ్చారని, మరీ ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా? ఇప్పటిదాకా ఒక్క సారైనా క్షేత్ర స్థాయిలో పరిశీలించలేదా? అని నిలదీశారు

“హైదరాబాద్‌లో చెత్త సేకరణ, శుభ్రత విషయం కూడా నేనే చెప్పాలా. ఎటు చూసినా రోడ్లపై చెత్త కనబడుతోంది. మీకు కనబడడం లేదా.. అసలు తనిఖీలకు వెళ్తున్నారా.. క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నారా. మీ తీరు ఇకనైనా మార్చుకోండి.. చెత్త నిర్వహణపై తక్షణమే చర్యలు చేపట్టండి. మెరుగైన వ్యవస్థను రూపొందించండి. రోడ్లపై చెత్త కనబడితే చర్యలు తప్పవు”“రెండు శాఖల మధ్య సమన్వయం చేసుకోవాలని, కలిసి పనిచేయాలని కూడా నేను చెప్పాలా. అది మీకు తెలియదా. సమీక్షకు వచ్చేటప్పుడు మిగతా 2లో

## పీఏసీ దర్యాప్తు జరగాలి




- ⌘వాషింగ్టన్ పోస్ట్ కథనంపై కాంగ్రెస్ స్పందించింది.
- ⌘అదానీ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు ఎల్ఐసీ నిధులను దుర్వినియోగం చేయడంపై పార్లమెంటరీ కమిటీ అయిన పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది.
- ⌘ఆర్థిక శాఖ, నీతి ఆయోగ్ కలిసి అదానీ గ్రూప్ మీద ఆర్థిక సంస్థల్లో విశ్వాసం పెంచేందుకు ఈ స్కెచ్ వేశాయని వ్యాఖ్యానించింది.

వాషింగ్టన్ పోస్ట్ కథనంపై కాంగ్రెస్ స్పందించింది. మిగతా 2లో

## ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా

థాయ్‌లాండ్, కంబోడియా దేశాల నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశారు.

తన పాలనలో కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ముగించామని, త్వరలో పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ ఘర్షణను కూడా పరిష్కరిస్తామని ప్రకటించారు



థాయ్‌లాండ్, కంబోడియా దేశాల నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ..తన పాలనలో కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ముగించామని, త్వరలో పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ ఘర్షణను కూడా మిగతా 2లో

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

రష్యా ‘బురవెస్నిక్’ అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం

ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన

ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి




ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే ‘బురవెస్నిక్’ క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు మిగతా 2లో

### క్రెడిట్ చోర్ ఎవరంటే

## అందరూ చెప్పేది చంద్రబాబు పేరే




- ▶▶రాష్ట్రంలో క్రెడిట్ చోర్ పదం విస్తృతంగా ఉందని.. క్రెడిట్ చోర్ ఎవరంటే అందరూ చెప్పేది చంద్రబాబు పేరేనంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.
- ▶▶ఇతరుల క్రెడిట్‌ని తన ఖాతాలో వేసుకోవటం చంద్రబాబుకు అలవాటేనన్నారు.

రాష్ట్రంలో క్రెడిట్ చోర్ పదం విస్తృతంగా ఉందని.. క్రెడిట్ చోర్ ఎవరంటే అందరూ చెప్పేది చంద్రబాబు పేరేనంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం

తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది.

ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే.

దీంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు.

ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు

### ‘మొంథా’ తుపాను వస్తోంది...

# అప్రమత్తంగా ఉండండి

**‘మొంథా’ తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ**

**అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్**

**ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను**

**గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం**



పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్ పై మొంథా తుపాన్ పెను ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో మిగతా 2లో

### బాగా చదివి సమాజానికి

## గౌరవం తీసుకురావాలి



- ❖మీకు అధికారం కావాలేమో... మాకు అది కూడా అవసరం లేదు: కేతిరెడ్డిపై మంత్రి సత్యకుమార్ ఫైర్
- ❖వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం
- ❖కేతిరెడ్డి 3.0 వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన సత్యకుమార్ మిగతా 2లో

అఖండ భూమి
సోమవారం 27-10-2025

## ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా

పరిష్కరిస్తానని ప్రకటించారు. ఇది తమ ప్రభుత్వం కేవలం 8 నెలల్లో ముగించిన 8 యుద్ధాల్లో ఒకటని వెల్లడించారు. అంటే సగటున ప్రతి నెలా ఒక యుద్ధాన్ని ఆపినట్టు లెక్క అని పేర్కొన్నారు.ప్రస్తుతం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఇటీవలే ప్రారంభమైన సంఘర్షణ మాత్రమే మిగిలి ఉందని ట్రంప్ అన్నారు. దానిని కూడా తాను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు."నాకు ఇద్దరు తెలుసు. పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాన మంత్రి ఇద్దరూ చాలా మంచి వ్యక్తులు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను, దీన్ని కూడా త్వరలోనే పరిష్కరిస్తాను" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇది నా అభిరుచి అని చెప్పకూడదు, ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన విషయం. కానీ నిజం చెప్పాలంటే, నేను దీనిలో మంచివాడిని. నాకు ఇది చేయడం ఇష్టం. అయితే ఈ పనిని ఐక్యరాజ్యసమితి చేయాలి, కానీ వారు చేయరు" అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు.ట్రంప్ ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితిపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. "నేను ప్రసంగిస్తుంటే ఐక్యరాజ్యసమితి నా టెలిప్రాంప్టర్‌ను ఆపివేసింది. నేను టెలిప్రాంప్టర్ లేకుండానే మాట్లాడవలసి వచ్చింది. వారు అలాంటి వాటిలో మాత్రమే మంచివారు. ఎస్కలేటర్ కూడా సరిగ్గా పనిచేయడం లేదు, ఆగిపోయింది. కానీ యూఎన్‌లో చాలా సామర్థ్యం ఉంది, వారు ఏదైనా చేస్తే బాగుండు. ఈ విషయంలో వారు మాకు ఎలాంటి సహకారం అందించలేదు" అని విమర్శించారు.

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్ యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడారు.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు.నాటో దేశాలు 'ఎస్ఎస్‌సీ-ఎక్స్-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురెవెస్ట్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గర లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు.

## రెండు రాష్ట్రాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంపై రాంచందర్‌రావు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ఇక్కడి బీజేపీ కార్యాలయంలో చర్చలు జరిపారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి హైదరాబాద్‌కు వచ్చిన మాధవ్, రాంచందర్‌రావుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల్లో కేంద్ర పథకాలు అమలవుతున్న తీరు, వాటిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సమాలోచనలు జరిపారు.సమావేశం తర్వాత రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడుతూ, పార్టీని మరింత విస్తరిస్తామని తెలిపారు. మాధవ్ మాట్లాడుతూ.. గతంలో బీజేపీ యువమోర్చా, ఏబీవీపీ ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సందర్భాల్లో పలుమార్లు హైదరాబాద్ కేంద్రంగా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలోనూ త్వరలోనే డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పీఏసీ దర్యాప్తు జరగాలి

అదానీ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు ఎల్ఐసీ నిధులను దుర్వినియోగం చేయడంపై పార్లమెంటరీ కమిటీ అయిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. ఆర్థిక శాఖ, నీతి ఆయోగ్ కలిసి అదానీ గ్రూప్ మీద అధిక సంస్థల్లో విశ్వాసం పెంచేందుకు ఈ స్కీమ్ వేశారని వ్యాఖ్యానించింది. 30 కోట్ల మంది ఎల్ఐసీ పాలసీదారుల కష్టార్జితాన్ని మోదీ దుబారా చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. తమ కష్టార్జితాన్ని మోదీ ఇలా అదానీని ఒడ్డున పడేయడానికి వాడుతున్నారని తెలుసా? అని ప్రశ్నించారు. ఇది తీవ్రమైన నేరమని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఎవరి ఒత్తిడితో అధికారులు ఒక ప్రైవేటు కంపెనీని రక్షించే కార్యక్రమానికి పూనుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు ఫోన్లు చేస్తే అధికారులు నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. గత ఏడాది అమెరికాలో అదానీ మీద ఆరోపణలు వచ్చినప్పుడు ఆ కంపెనీ షేర్లు ఘోరంగా పడిపోయాయని, ఒక్క ఎల్ఐసీకే రూ.7,850 కోట్ల నష్టం వచ్చిందని ప్రస్తావించారు. అదానీ రెండు వేల కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చి అనుమతులు సంపాదించారని స్వయంగా అమెరికా ప్రభుత్వమే ఆరోపించిందని చెప్పారు.

## బాగా చదివి సమాజానికి గౌరవం తీసుకురావాలి

విద్యార్థులు బాగా చదివి మంచి ఉద్యోగాలు సాధించాలి. తద్వారా కుటుంబానికి అండగా నిలవాలి. సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.మా సంస్కృతి సేవా సమితి గత నెలలో ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించింది. 120 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో మార్కుల ఆధారంగా 12 మందిని నిర్వాహకులు ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు నవంబరు 9 నుంచి శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది.ఈ నేపథ్యంలో ఎంపికైన విద్యార్థులు మంత్రి సత్యకుమార్ యాదవ్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. పోటీ ప్రపంచంలో నిలబడలాంటే శ్రమతో పాటు సమయస్ఫూర్తి కూడా ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలనే తపన ఉండి దానికి పరిశ్రమ తోడైతే విజయం సాధించడం నిశ్చయమన్నారు. బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని విద్యార్థులకు సూచించారు.వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇటీవల చేసిన 3.0 వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. కేతిరెడ్డికి ఆయన సీరియస్ హెచ్చరిక జారీ చేశారు. కూటమి కార్యకర్తలకు హాని కలిగించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

## క్రెడిట్ చోర్ ఎవరంటే అందరూ చెప్పేది చంద్రబాబు పేరే

ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇతరుల క్రెడిట్‌ని తన ఖాతాలో వేసుకోవటం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ప్రజల సొమ్ముతో చంద్రబాబు, లోకేష్ విదేశాల్లో విలాసాలు చేస్తున్నారు. 2014-19లో కూడా విదేశాల్లో పర్యటనలు చేశారు. కానీ రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం కలగలేదు" అని చంద్రశేఖర్ మండిపడ్డారు."ఎయిర్ బస్, ఆలీబాబా లాంటి సంస్థలు సహా 150 సంస్థలు పెట్టుబడి పెట్టబోతున్నట్టు ఎల్లో మీడియా వార్తలు రాశాయి. మరి ఆ పెట్టుబడులు ఏవీ?. ఒక్క సంస్థ కూడా ఎందుకు రాలేదు?. చంద్రబాబు తన జల్సాల కోసమే విదేశాల్లో విహరిస్తున్నారు. ఏపీలో దోచుకున్నదంతా చంద్రబాబు విదేశాల్లో దాచుకోవటానికే వెళ్తున్నారు. తన ప్రచార పిచ్చికి ఎల్లో మీడియాని వాడుకుంటున్నారు. వైఎస్ జగన్ తీసుకు వచ్చిన డేటా సెంటర్ చంద్రబాబు నిస్సిగ్గుగా తన ఖాతాలో వేసుకుంటున్నారు.2020లోనే జగన్ అదానీ డేటా సెంటర్ కు శంకుస్థాపన కూడా చేశారు. ఐటీ పార్కు నిర్మాణం ద్వారా 25 వేల ఉద్యోగాలు ఇచ్చేలా ఒప్పందం కూడా చేశారు. సింగపూర్ నుండి సబ్‌సీ లైన్‌కు అప్పుడే శంకుస్థాపన చేశారు. అంతా అయిన తర్వాత చంద్రబాబు వచ్చి ఆ క్రెడిట్ కొట్టేయాలని చూస్తున్నారు. రూ.87 వేల కోట్లు పెట్టుబడి పెడుతున్న అదానీ పేరును చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదు?. అదానీ పేరు చెబితే జగన్ హయాంలో జరిగిన ఒప్పందాలు, పెట్టుబడుల విషయాలు వెలుగులోకి వస్తాయని భయం" అంటూ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## 'జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే.. మంచి మెజారిటీతో గెలుస్తాం'

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగర పరిధిలో ఉన్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నికలో గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలుపు సొంతం చేసుకుంటామన్నారు. ' జూబ్లిహిల్స్ లో 46 వేల ఇళ్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులు అన్నింటిని హైకమాండ్ అన్ని గమనిస్తుంది. అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నాం. మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయం. ఎవరైనా, ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయం. గోడలకు చెవులు ఉండే సమయం. జాగ్రత్తగా మాట్లాడాలి. కొంతమంది ఎమ్మెల్యేలకు డిసిసి బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డిసిసి బాధ్యతలు తీసుకోవడం మంచిది. ఎమ్మెల్యేలకు డిసిసి పదవులు డబుల్ పోస్టులుగా చూడం. కుటుంబాలు అంటే అప్పటికే పార్టీలో ఉండి, సర్వీస్ చేస్తుంటే అడ్డంకి ఉండదు.

## శవాల మీద రాజకీయం చేస్తున్న వైసీపీ: ఎంపీ శబరి

కర్నూలు బస్ ప్రమాద ఘటనపై వైసీపీ అనుసరిస్తున్న వైఖరిపై నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మండిపడ్డారు. ఆదివారం అమరావతిలో ఎంపీ శబరి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ ప్రమాద ఘటనపై అందరూ బాధలో ఉంటే.. వైసీపీ, సాక్షి మీడియా మాత్రం శవాల మీద రాజకీయం చేస్తుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శవాల మీద వాలే రాబందుల మాదిరిగా వైసీపీ, సాక్షి మీడియా వ్యవహరిస్తోందని విమర్శించారు. సత్యమే జయతే అనే పేరు పెట్టుకుని అసత్య కథనాలు పుట్టిస్తున్నారని పేర్కొన్నారు.కల్తీ మద్యం తాగిన బైకర్ వల్లే బస్సు ప్రమాదం జరిగిందంటూ అసత్య కథనాలు పుట్టించారని సదరు మీడియా ఛానల్‌పై ఆమె నిప్పులు చెరిగారు. మహిళ అయిన వైఎస్ భారతీ నడుపుతున్న సాక్షి మీడియాలో అవాస్తవాలే వస్తున్నాయని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశ్యంతోనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. గతంలో అలా చేయడం వల్లే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. ఇంకా ఇలాగే అసత్య ప్రచారాలు కొనసాగిస్తే.. ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని ఎంపీ శబరి జోస్యం చెప్పారు.

# మీరు మారరా

గతంలో ఇచ్చిన నివేదికలనే మళ్లీ తీసుకొస్తారా. ఇదా మీ పనితనం. కీలక అధికారులు వ్యవహరించేది ఇలాగేనా. ఇకనైనా సమన్వయంతో వ్యవహరించి.. పనులు త్వరితగతిన పూర్తి చేయండి" ఇటీవల పలు శాఖలపై సమీక్షల సందర్భంగా పలువురు ఐఏఎస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలివి. మునిసిపల్, వైద్య-ఆరోగ్య, ఆర్ అండ్ బీతోపాటు మరో రెండు, మూడు శాఖలపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహించారు. ఆ సమయంలోనే అధికారులు వ్యవహరిస్తున్న తీరు, ఆయాశాఖల్లో అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిసింది. "శాఖలకు అధిపతులుగా మీరే అన్ని అంశాలను గమనించుకుంటూ వెళ్లాలి కదా. మీరే ఇలా అలసత్వంగా, సమన్వయం లేకుండా వ్యవహరిస్తే ఎలా? చెత్త సేకరణ విషయం కూడా నేను చెప్పేదాకా వచ్చిందంటే మీరు ఎలా పని చేస్తున్నారో అర్థమవుతుందా" అంటూ చీవాట్లు పెట్టినట్లు సమాచారం. ఇక, సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్న మంత్రిత్వ శాఖల అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తినట్లు తెలిసింది. 'ఏంటి మారరా.. తీరు మార్చుకోండి' అంటూ ఘాటుగా హెచ్చరించినట్లు సమాచారం.ఇటీవల నిర్వహించిన సమీక్షలో హైదరాబాద్‌లో ఎటు చూసినా చెత్త కనబడుతోందని, ఆ పరిస్థితి ఎందుకొచ్చిందని ఆ శాఖ ముఖ్య అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇక నుంచి హైదరాబాద్‌లో రోడ్లపై చెత్త కనబడకూడదని, ఇప్పుడు అవలంబిస్తున్న విధానం కన్నా మెరుగైన విధానం తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో లోతుగా అధ్యయనం చేస్తున్నారా? లేదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. రెండు, మూడు శాఖల సమన్వయంతో సంయుక్తంగా చేపట్టాల్సిన పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, కనీసం శాఖల మధ్య సమన్వయం చేసుకోలేరా? అని చురకలు అంటించినట్లు తెలిసింది. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సమీక్షలో ఇచ్చిన నివేదికనే మళ్లీ ఇచ్చారని, మరీ ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా? ఇప్పటిదాకా ఒక్క సారైనా క్షేత్ర స్థాయిలో పరిశీలించలేదా? అని నిలదీశారు. ఉస్మానియా ఆస్పత్రి పనుల విషయంలో నిర్మాణ స్థలంలో ఉన్న ఓ పెట్రోల్ బంకును ఖాళీ చేయించి ఆ స్థలాన్ని అలాగే ఉంచడం పట్ల సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, ఫెన్సింగ్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఆ స్థలం ఖాళీగా ఉండడంతో లీజుకు ఇస్తారేమోనని కొందరు పైరవీలు చేయిస్తున్నారని ప్రస్తావించారు. తక్షణమే ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య శాఖల మధ్య సమన్వయం కొరవడిందని, నిర్మాణ పనులు, యంత్రాలు అమర్చే పనుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్లు, ఇతరత్రా యంత్రాలు బిగించేందుకు ముందుగానే నిర్మాణాలు చేపట్టాలని, అంతా పూర్తయ్యాక మళ్లీ కూలగొట్టడం, మరమ్మతులు చేయడం మానుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో యంత్రాల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రాష్ట్రంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచిస్తున్నా.. అధికారులు ఏమాత్రం మారడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం సందర్భంగా హడావుడి చేయడం తప్పి తే.. ఆ తర్వాత వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవైపు సీఎం, మరోవైపు సీఎస్, సీఎంవో అధికారులు ఎన్ని సూచనలు చేస్తున్నా.. అటు కలెక్టర్లు, ఇటు రాష్ట్రస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే వాదన వినిపిస్తోంది.

## 'మొంథా' తుపాను వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధికార యంత్రాంగంతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 28వ తేదీ ఉదయానికి వాయుగుండం తీవ్రమైన తుపానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సోషల్ మీడియాను వాడుకోవాలి..

మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుపాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుపాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం వేగంగా చేరవేయాలని, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

రంగంలోకి ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

తీర జిల్లాలలో ఇప్పటికే ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి.. తుపాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

విద్యుత్, తాగునీటి సరఫరాకు అంతరాయం కలగవద్దు

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఎమర్జెన్సీ వాహనాలు సిద్ధం

తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11 సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు - పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

సముద్రంలోని పడవలను వెనక్కి పిలిపించాలి

పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ-ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుపాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని.. ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు.వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు."ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు.

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం

మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది.ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు.ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. AI-171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో దేశ ప్రజలకు స్వాతంత్ర్యం సుదూరస్వప్నంగా ఉండేదన్న మోదీ.. ఆ కాలంలో బ్రిటీష్‌వారి దోపిడీని గుర్తు చేశారు. అప్పట్లో తెలంగాణ, హైదరాబాద్ ప్రజలపై దమనకాండ తీవ్రంగా ఉండేదన్న మోదీ.. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై, బ్రిటీషర్ల అకృత్యాలపై 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమించాడని మోదీ చెప్పారు.నిజాం పోలీసు అధికారిని కొమురం భీం చంపడమే కాకుండా, అరెస్ట్ కాకుండా తప్పించుకోగలిగారని కీర్తించారు. అసంఖ్యాక ప్రజల హృదయాల్లో, ముఖ్యంగా ఆదివాసీల మనస్సుల్లో.. కొమురం భీం సుస్థిరస్థానం సంపాదించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కొమురం భీం నుంచి యువత ఎంతో నేర్చుకోవాలని కూడా ప్రధాని మోదీ సూచించారు.ప్రధాని నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" రేడియో కార్యక్రమంలో భాగంగా నేడు 127వ ఎపిసోడ్ ప్రసారం అయింది. ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ సంస్కృత భాష, వందేమాతరం, కాఫీ ఉత్పత్తులు, సర్దార్ పటేల్ జయంతి వంటి పలు అంశాలతోపాటు ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీమ్‌పై ప్రశంసలు కురిపించారు.నిజాం దురాగతాలపై తన 20 ఏళ్ల వయసులోనే భీం ఎలా పోరాటం చేసాడో వివరించారు.అక్టోబర్ 22న కొమురం భీం జయంతిని పురస్కరించుకొని.. 20వ శతాబ్దం తొలినాళ్లలో స్వాతంత్ర్యం ఓ కళలా ఉండేదని.. అలాంటి సమయంలో 20 ఏళ్ల వయసులోనే కొమురం భీమ్ ఉద్యమించి ఆదివాసీల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడని తెలియజేశారు. ఎంతోమంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన భీం గురించి యువత తప్పకుండా తెలుసుకోవాలి అని మోడీ మన్‌కీ బాత్‌లో పిలుపునిచ్చారు. "మన్ కీ బాత్" భారత ప్రధాని నరేంద్ర మోడీ రేడియో ద్వారా ప్రసంగించే వార్షిక ప్రసంగ కార్యక్రమం.

## చంద్రబాబుకు రైతులంటే పగ: కాకాణి

ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షాలకు వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని ఆదుకోవాలన్నచిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని దుయ్యబట్టారు.చంద్రబాబుకు రైతులంటే పగ.. వారి గోడును పట్టించుకునే పరిస్థితిలో లేడు. రైతుల సమస్యలను గాలికొదిలేసి తండ్రీకొడుకులు విదేశాల్లో తిరుగుతున్నారు. రైతుల సమస్యలపై చంద్రబాబు, లోకేష్ హేళనగా మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ యూరియా కొరత లేదు. కూటమి పాలనలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని చంద్రబాబే అంగీకరించారు" అని కాకాణి గుర్తు చేశారు."తుపాను నేపథ్యంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ముఖ్యంగా రైతాంగానికి సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు, హెచ్చరికలు లేవు. వరి నాట్లు వేసిన తరువాత యూరియా కొరత ఏర్పడింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. నెల్లూరు జిల్లాకు సంబంధించి 2 లక్షల ఎకరాలలో రైతులు నష్టపోయారు. మరో వైపు లక్ష ఎకరాలలో నెల్లూరు, కర్నూలు, ఒంగోలులో నీట మునిగిపోయింది. రాష్ట్రంలో వ్యవసాయ శాఖా మంత్రి పనిచేస్తున్నాడా?. రైతుల కష్టాలపై ఏమాత్రం అయినా స్పందన ఉందా?.ఇప్పటికే మామిడి రైతులు, పత్తి రైతులు భారీగా నష్టపోయారు. తాజా వర్షాలతో 50 వేల ఎకరాల పంట నష్టపోయారు. మొక్కజొన్న రైతులు ఎకరానికి 12 వేల రూపాయలు మేర నష్టపోయారు. కృష్ణ, గోదావరి డెల్టాలలో తుపాన్ నేపథ్యంలో వరి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం వుంది. పంట నష్టం పై ఎక్కడా నష్టపరిహారం లేదు. చంద్రబాబుకు రైతు అంటే పట్టదు.. వ్యవసాయం అంటే గిట్టదు. చంద్రబాబు ఇప్పటి వరకు రైతులపై ఒక్క సమీక్ష నిర్వహణ లేదు. టమోటా రైతులు, ఉల్లి రైతులను హేళనగా మాట్లాడే పరిస్థితి. వైఎస్ జగన్ హయాంలో ఏనాడు అయినా యూరియా కోసం రైతు కష్టపడ్డ పరిస్థితులు లేవు. రైతుల కోసం జగన్ నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశాడు. ఇన్పుట్ సబ్సిడీ ఊసే లేదు. చంద్రబాబు ఏనాడు సీఎం అయినా రాష్ట్రం దుర్భిక్షం... రైతాంగానికి తీరని నష్టం. అన్నదాత సుఖీభవ సాక్షిగా రైతులకు 20 వేలు ఇస్తానని హామీ ఇచ్చాడు. నేడు కేవలం ఐదు వేలు ఇచ్చి మోసం చేశాడు. వ్యవసాయ శాఖ మంత్రి దళారీల లబ్ధి కోసం పనిచేస్తాడు తప్ప రైతుల కోసం కాదు. రైతులను ఆదుకోకపోతే వైఎస్సార్‌సీపీ వారికి తోడుగా నిలుస్తుంది. ఎకరానికి మూడు బస్తాలు ఇవ్వడం, దానికి కార్డులు పంచడం హాస్యాస్పదం. యూరియా విషయంలో చంద్రబాబు సర్కార్ పూర్తిగా ఫెయిల్ అయింది. యూరియా కోసం రేషన్‌లాగా కార్డులు పంచిన చరిత్ర హీనుగా చంద్రబాబు నిలిచిపోతాడు. రైతులకు అవసరం మేర యూరియా పంపిణీ చేయాలి" అని కాకాణి డిమాండ్ చేశారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొద్దునిద్ర పోతుంటే బీఆర్ఎస్ పార్టీ వలస కార్మికులను ఆదుకుంది. ఉపాధి కోసం జోర్డాన్ దేశానికి వెళ్లి.. అక్కడ చిక్కుకుపోయిన 12 మంది వలస కార్మికులను స్వదేశానికి తీసుకొచ్చి.. వాళ్ల సొంత ప్రాంతాలకు పంపించాం" అని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, వాళ్లకోసం ప్రత్యేక పాలసీ తెస్తామని ఎన్నో చెప్పారని, కానీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని శనివారం ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. 'తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు.

## నిజామాబాద్ లో నా ఓటమి వెనుక కుట్ర ఉందో లేదో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి

తెలంగాణ ఉద్యమంలోకి అడుగుపెట్టాను. ఎన్నో అవమానాలు ఎదురైనా ఓపికతో భరించాను," అని గుర్తుచేసుకున్నారు. నిజామాబాద్ లో తన ఓటమి వెనుక పెద్ద కుట్ర జరిగిందని ఆరోపించిన కవిత, "ఏం జరిగిందో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆలోచించాలి. జరిగిన కుట్ర గురించి పిల్లల్ని అడిగినా చెబుతారు" అని వ్యాఖ్యానించారు.ఇకపై తన ప్రయాణం ప్రజలతోనే అని స్పష్టం చేసిన కవిత, తన భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. "తెలంగాణ వచ్చి పదేళ్లు గడిచినా అమరవీరుల కుటుంబాలకు సరైన గౌరవం, న్యాయం దక్కలేదు. వారి కోసం పోరాడాల్సిన అవసరం ఉంది. ఈ 'జనం బాట'లో భాగంగా మేధావులు, విద్యార్థులు, రైతులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడతాను. అందరి భాగస్వామ్యంతో ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి సాధించడమే నా లక్ష్యం" అని తెలిపారు. జాగృతి సంస్థ ద్వారా విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలు కొనసాగిస్తానని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజలకు కవిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. "నిజామాబాద్ జిల్లా నా మెట్టినిల్లు. ఎంపీగా, ఎమ్మెల్సీగా నాకు పట్టం కట్టి నా రాజకీయ జీవితానికి శ్రీకారం చుట్టిన గడ్డ ఇది. అందుకే ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవడానికి ఇక్కడి నుంచే 'జాగృతి జనం బాట'ను ప్రారంభించడం సముచితంగా భావించాను. నాకు ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రజలకు, యువతకు నిండు హృదయంతో ధన్యవాదాలు" అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా వ్యాఖ్యలు, కొత్త కార్యక్రమం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఇన్నేళ్ల తన రాజకీయంలో తెలంగాణ ఉద్యమకారుల కోసం గట్టిగా కొట్లాడలేకపోయానని.. అందుకు ఆ కుటుంబాలకు క్షమాపణలు చెబుతున్నానని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి తరఫున శనివారం జనం బాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అంతకంటే ముందు.. గన్ పార్క్ వద్ద అమరులకు నివాళులు అర్పించాక ఆమె మీడియాతో మాట్లాడారు. "తెలంగాణ అమరవీరుల కుటుంబాలను నేను క్షమాపణలు కోరుతున్నా. గతంలో నేను గట్టిగా కొట్లాడలేకపోయా. ప్రతి కుటుంబానికి కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా. నా జాగృతి జనం బాటలో అందరినీ కలుస్తా. 33 జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాలను కలుస్తా" అని అన్నారామె. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది అమరుల అయ్యారు. తెచ్చుకున్న తెలంగాణలో అమరుల ఆశయాలు నెరవేర్చడంలో ఎంత వరకు ముందుకు వెళ్ళామో? ఆలోచించుకోవాలి. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 అమరులు అయ్యారని అనేక సందర్భాల్లో చెప్పాం. అమరవీరుల కుటుంబాలకు అనుకున్న మేర న్యాయం చేయలేకపోయాం. ఈ మొత్తంలో 580 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చాం. ఉద్యమకారులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లు,కొన్ని చోట్ల ఎంపీపీ, జెడ్పిటిసి టిక్కెట్లు వచ్చాయి. కానీ ఉద్యమకారులకు అనుకున్న మేర న్యాయం జరగలేదు. నేను మంత్రిగా లేకపోయినా ఎంపీగా అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగాలని అడిగాను. ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు కోట్లాడలేక పోయినందుకు నేను బహిరంగ క్షమాపణ చెప్తున్నా అని కవిత వ్యాఖ్యానించారు.రైతన్నలకి ఎకరాకి రూ.50వేల పరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇవాళ(శనివారం) నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం యంచ గ్రామంలో 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని కవిత ప్రారంభించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని ఆమె ఆరోపించారు.తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత.. వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే రైతులకు నష్టం జరిగేది కాదన్నారు. అధికారులు, మంత్రులు చేసిన పాపం రైతులకు శాపంగా మారిందని ఆమె వాపోయారు. రైతులకు యూరియా సైతం అందించలేని అసమర్థ ప్రభుత్వమిదని, బోనస్, మద్దతు ధర ఇవ్వకుండా రైతులను అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజమహేంద్రవరంలో ఘనంగా విగ్రహ ఆవిష్కరణ.

తిలక్ రోడ్ లోని ది రెడ్డిస్ కల్చరల్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో నగర రెడ్డి ప్రముఖులు కీర్తిశేషులు కర్రి చిన్న అప్ప రెడ్డి గారు, కీర్తిశేషులు మేడపాటి సీతారామి రెడ్డి గారు ల విగ్రహావిష్కరణ ఘనంగా జరిగినది.



**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఈ విగ్రహావిష్కరణకి ముఖ్యఅతిథిగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ షాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గారు వచ్చి విగ్రహావిష్కరణ చేసినారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీ.కే. విశ్వేశ్వర రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ రాజమండ్రి మాజీ అధ్యక్షులు అశోక్ కుమార్ జైన్, కీర్తిశేషులు కర్రీ చినప్ప రెడ్డి గారి అబ్బాయి కర్రి సురేందర్ రెడ్డి, కుమార్తె నిమ్మకాయల మాధురి గారు, సీతారామ రెడ్డి గారి అబ్బాయిలు మేడపాటి శ్రీనివాస్ రెడ్డి గారు, మేడపాటి అనిల్ రెడ్డి గారు, కోడలు మేడపాటి షర్మిల రెడ్డి గారు, తేతలి స్వరూప రెడ్డి, భార్య తేతలి సత్య సౌందర్య, మితాక్షి మేఘన రెడ్డి, విగ్రహాలకి దండలు వేసి పువ్వులు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ది రెడ్డిస్ కల్చరల్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహా జ్వాల వ్యక్తి కామ్రేడ్ గోడ్డేటి దేముడు

అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి





**అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంత ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేసిన మహాజ్వాల వ్యక్తి కామ్రేడ్ గోడ్డేటి దేముడు అని ఆయన కుమార్తె అరకు మాజీ, ఎంపీ ,వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోడ్డేటి మాధవి అన్నారు. ఆదివారం మండలంలో వెలగల పాలెం గ్రామంలో గోడ్డేటి దేముడు స్మృతి వనములో దేవుడు 10వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు మాజీ ఎంపీ గోడ్డేటి మాధవి మాట్లాడుతూ చింతపల్లి నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించి గిరిజన మైదాన ప్రాంత ప్రజల్లో గుండెల్లో దేవుడై నిలిచి ఉన్నారని అన్నారు. దేవుడు మరణించి పదేళ్లు అయిన జనం మధ్యలో ఉన్నట్లు ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతంలో అనేక భూ పోరాటాలు చేసి వేలాదిమంది గిరిజనుల బ్రతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తిని కొనియాడారు. ఆయన కుమార్తెగా పుట్టడం తాము చేసుకున్న అదృష్టమని అభిప్రాయపడ్డారు అనంతరం అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు మాట్లాడుతూ దారిద్ర రేఖ దిగువనున్న వారి బ్రతుకులలో వెలుగులు నింపేందుకు పోరాటాలు చేసినప్పుడే నిస్వార్థ నాయకుడైన గోడ్డేటి దేవుడికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు. ముందుగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేముడు, రామనాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, అనకాపల్లి జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు గురు బాబు, మాజీ సర్పంచులు గుమ్మ రాంబాబు, నీలపు సూరిబాబు, కుడుముల రాజు, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సెగ్గే సత్తిబాబు , వైసిపి నాయకులు రామ్మూర్తి, అల్లూరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ ఉద్యోగులు ఉపాధ్యాయులు, గోడ్డేటి దేముడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## జి.మాడుగుల లో ఓపెన్ హౌస్.




**జి.మాడుగుల, అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక స్టేషన్ లో ఎస్సై షణ్ముఖరావు, సి ఐ శ్రీనివాస్ రావు లు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు స్వీయ రక్షణ కోసం ఆయుధాలు ఎలా ఉపయోగించాలో చూపించారు. విద్యార్థులు చెడు వైపు వెళ్లకూడదని అన్నారు. గంజాయి జోలికి విద్యార్థులు దూరం గా ఉండాలని ఎస్సై షణ్ముఖరావు అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్, పై అవగాహన కల్పించారు.స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు.

## ఇండియన్ కాంపిటేషన్ క్విజ్ పోటీలో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినికి ప్రధమ బహుమతి



**చెరుకుపల్లి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** చెరుకుపల్లి మండల స్థాయిలో ఈరోజు జరిగిన ఇండియన్ కాంపిటీషన్ క్విజ్ కాంపిటీషన్లో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని బొర్రు రూపాశ్రీ మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి లో చదువుతున్న ఎం శ్రావణ ప్రియ టెన్త్ క్లాస్ విద్యార్థిని ద్వితీయ బహుమతి మరియు జడ్పీహెచ్ఎస్ గుళ్ళపల్లి లో 9వ తరగతి చదువుతున్న ఎస్ సంజన లక్ష్మీ తృతీయ బహుమతి పొందినారు జడ్.పి.హెచ్.ఎస్ చెరుకుపల్లి ప్రధానోపాధ్యాయులు వారు మరియు చెరుకుపల్లి మండల విద్యాశాఖ అధికారి విజేతలను బహుమతులతో సత్కరించడం జరిగినది

## కళ్యాణపు వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, అక్టోబర్ 26(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులోని శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ కాపు కళ్యాణ మండపంలో జరిగిన కళ్యాణపు వారి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని సతీష్ వెడ్స్ గీత నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవానిసాయిబాబు,ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, చల్లా నానాజీ,రామానుజుల శేషగిరిరావు,చల్లా సుధీర్ కుమార్, కళ్యాణపు రాంబాబు, శ్రీపతి వీర్రాజు,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,లడ్డా, తిరణం ఉమ,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలో,రౌడీ షీటర్లకు,రిప్ రాప్ బ్యాచ్ సభ్యులుకు, కౌన్సిలింగ్ నిర్వహణ

శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించరాదు,

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఎటువంటి ప్రమేయం ఉండకూడదు,

సత్ప్రవర్తనతో మెలగాలి,

లిజిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.,






**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్, ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల 48 మంది రౌడీ షీటర్లకు, 8 మంది రిఫ్ రాఫ్ బ్యాచ్ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహణ.లి ఇకపై ఎవరికి ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో ప్రమేయం ఉండరాదని, శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించరాదని, సత్ప్రవర్తనతో మెలగాలని వారందరికీ ఇన్స్పెక్టర్( డిస్టిక్ ఎన్ డి పి ఎస్ టీం) శ్రీ వై. రాంబాబు గారు, ఇన్స్పెక్టర్( త్రీటౌన్) శ్రీ వి. అప్పారావు గారు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు వారి సిబ్బంది కలిసి క్వారీ మార్కెట్ నందు కౌన్సిలింగ్ నిర్వహించినారు.

# పండుగ వాతావరణంలో ఘనంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు జన్మదిన వేడుకలు

- బిసిటీ ఆధ్వర్యంలో పి..4లో భాగంగా పలువురికి ఆర్థిక సహాయం
- చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందచేత
- రూ. 10 లక్షలతో రూపొందించిన పార్కు ప్రారంభం
- ప్రభుత్వ ఆసుపత్రికి 4 వీల్ చైర్లు బహూకరణ
- 1,000 మంది మహిళలకు చీరలు పంపిణి
- 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- పదిమందికి స్ఫూర్తిగా నిలిచేలా సేవా కార్యక్రమాలు
- కూటమిలోని మూడు పార్టీలు ఒకే అజెండాతో పని చేస్తున్నాయి
- భవిష్యత్తులో కూడా ప్రజలు ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్







**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తన పుట్టిన రోజు ఆడంబరంగా కాకుండా పదిమందికి స్ఫూర్తిగా నిలిచేలా సేవా కార్యక్రమాలు చేపట్టామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఆ దిశగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే పదవి హోదా కాదని ఇది ఒక బాధ్యత అని ఆయన అన్నారు. తిలక్ రోడ్డులోని తన నివాసం వద్ద ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ (బిసిటీ) తరపున 11 మందికి విద్య, వైద్యం నిమిత్తం రూ. 70 వేలు, ముగ్గురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి 4 వీల్ చైర్లు బహూకరించారు. 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నగర టీడీపీ ఆధ్వర్యంలో 1,000 మంది మహిళలకు చీరలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఒకే అజెండాతో పని చేస్తున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజలు ఆశీర్వదించాలి ఆయన కోరారు. తమ కుటుంబం మీద ఆదరాభిమానంతో నాలుగు పర్యాయలుగా ప్రజలు పదవులు కట్టబెడుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో తమ ఇంట్లో మేయరు, ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు వచ్చారని ఆయన పేర్కొన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా 43 మరియు 44 డివిజన్ల ప్రజలకు ఉపయోగపడేలా మల్లికార్జున నగర్లో రూ.10 లక్షల వ్యయంతో రూపొందించిన పార్కును కూడా నేడు ప్రారంభించుకుంటున్నామని ఆయన చెప్పారు. ఇంత వరకు రాజమండ్రి సిటీ నియోజక వర్గంలో రూ.3 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముందస్తు పుట్టిన రోజు వేడుకలు



- యాళ్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ ఆధ్వర్యంలో...
- 2వేల మందికి 5 కిలోల వంతున బియ్యం బ్యాగులు పంపిణి
- భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే. ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఈవీఎం ఎమ్మెల్యే కాదు ఎవ్రీ టైమ్ రాజమండ్రిసిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు: డాక్టర్ యాళ్ల ప్రదీప్
- మరో 20 ఏళ్ళు కూటమి అధికారంలో ఉంటుంది... ఆదిరెడ్డి వాసు ఎమ్మెల్యేగా ఉంటారు : నాయకులు





**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ఏగాలి వీచినా రాజమండ్రిలో టీడీపీ జెండా ఎగరవేస్తున్న, మహిళలకు ప్రజలకు పాదాభివందనలు చేస్తున్నానని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) వినయంగా చెప్పారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పని చేస్తూ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. యాళ్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ సుకుమార్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నటరాజ్ థియేటర్ వద్ద ఆదిరెడ్డి శ్రీనివాస్ ముందస్తు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వేలమందికి 5 కేజీల వంతున బియ్యం బ్యాగులను, మొక్కలను పంపిణి చేశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు భారీ కేకు కట్ చేశారు. ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బుడ్డిగ రవి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రిని టీడీపీకి కంచుకోటగా మార్చి వరుస విజయాలు అందిస్తున్న నగర ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.తమను కుటుంబ సభ్యులుగా ఆదరిస్తున్న ప్రజల మధ్యకు రావడం గొప్ప అనుభూతిని ఇస్తోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.16 సంవత్సరాలుగా తమ కుటుంబంలో తన తల్లిని మేయరుగా, తండ్రిని ఎమ్మెల్సీగా, తన సతీమణిని ఎమ్మెల్యేగా, ఇప్పుడు తనను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. నాయకత్వ లక్షణాలు పెంచేందుకు


అందరికీ పదవులు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. అనవసర విమర్శలు,అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులు తన మంచితనాన్ని చేతకానితనంగా భావించవద్దని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. తాను కన్నెర్ర చేస్తే అన్ని ప్రాంతాల్లో ఉన్న తన అభిమానుల ఆగ్రహాన్ని ప్రత్యర్థులు తట్టుకోలేరని ఆయన వ్యాఖ్యానించారు. అయితే రాజకీయ వాతావరణ బాగుండాలని, నగరం, మహిళలు సురక్షితంగా ఉండాలని తాను కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ముందస్తు పుట్టిన రోజు వేడుకల నిర్వాహకుడు యాళ్ల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ సుకుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నయ్య ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ మొన్నటి ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయిన అక్కసుతో, అసుయతో వాసు అన్నయ్యను ఈవీఎం ఎమ్మెల్యే అంటున్నారని, కాని రాజమండ్రి సిటీలో ఎవ్రీ టైమ్ ఆయనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అని, రానున్న రోజుల్లో మంత్రిగా పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటారని ఆయన ఆకాంక్షించారు. ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి మంచిచెడ్డలు చూసే యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నిజమైన ప్రజా నాయకుడని 43 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వాసుమరో 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండాలని ఆశీస్సులు అందచేశారు. నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షుడు ఉప్పులూరి జానకి రామయ్య, రాచపల్లి ప్రసాద్, కూటమి నాయకుడు దొండపాటి సత్యం బాబు, యెనుముల రంగబాబు, నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, కప్పల వెలుగు కుమారి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మంతా తుఫాన్ పై బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం




సూర్యలంక బీచ్ మూసివేత

నిర్మాషంగా మారిన సూర్యలంక బీచ్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్ లను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ బాపట్ల జిల్లా పరిధిలోని బీచ్ లను తాత్కాలికంగా మూసివేస్తున్నామని, యాత్రికులకు/భక్తులకు ప్రవేశం లేదని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మోంతా తుఫానుగా మార్పు చెందే అవకాశం ఉందని, వాతావరణ శాఖ నుండి అందిన సమాచారం మేరకు ఈనెల 27, 28, 29 తేదీలలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా పరిధిలోని సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం, సీ బ్రిడ్జ్, కటారి వారి పాలెం, పొట్టి సుబ్బయ్య పాలెం, మోటుపల్లి, పల్లెపాలెం, చిన్నగంజాం, పరిసవారిపాలెం, నక్షత్రానగర్ తదితర బీచ్ లను 26 తేదీ నుండి మూసి వేయడం జరుగుతుంది అని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఎవరూ కూడా బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలోకి రావద్దని జిల్లా ఎస్పీ యాత్రికులు భక్తులకు సూచించారు. కార్తీక మాసం పురస్కరించుకొని కార్తిక సోమవారాలు పుణ్య స్థానాలు ఆచరించాలని ఉద్దేశంతో సముద్ర తీరాలకు రాదలిచిన భక్తులు ఈ విషయాన్ని గమనించి రావద్దని తెలిపారు. ఎవరైనా పోలీస్ శాఖ హెచ్చరికలను మీరి జిల్లాలోని సముద్ర తీరా ప్రాంతాలలోకి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మత్స్యకారులు వేటకు వెళ్లడం నిషేధించడం జరిగిందన్నారు. ఎవరో కూడా వేటకు వెళ్ళవద్దని, ఎవరైనా వెళ్ళి ఉంటే వారు వెంటనే తీరానికి వచ్చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. మోంతా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులు అలెర్ట్ చేశారు మంతా తుఫాన్ బలపడుతున్న తీవ్ర వాయుగుండం రాష్ట్రంలో 4 రోజుల పాటు భారీ వర్షాలు నేడు కాకినాడ అంబేద్కర్ కోనసీమ, ప.గో. కృష్ణా, బాపట్ల.. ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ గంటకు 60-80 కి.మీ వేగంతో ఈదురు గాలులు అన్ని ఓడరేవుల్లో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు



## వాయుగుండంగా మారిన అల్పపీడనం

మూడు రోజులపాటు భారీ వర్షాలు!



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిన అల్పపీడనం - వాయువ్యదిశలో కదిలి ఈనెల 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం - తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురు గాలులు వీస్తాయి ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగిన తీవ్ర అల్పపీడనం ఇవాళ ఉదయం అదే ప్రాంతంలో వాయుగుండంగా బలపడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నేడు తీవ్రవాయుగుండంగానూ ఎల్లుండి ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఇదే కాకుండా దక్షిణ అండమాన్ సముద్ర ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం సూచించింది.

**తీవ్రజి తుపానుగా మారే అవకాశం :** నైరుతి బంగాళాఖాతం దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. ఈ తుపాను వాయువ్యదిశలో కదిలి మరింత బలపడి 28 అక్టోబర్ ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. కాకినాడకు సమీపంలో 28న సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారి తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు చెప్పింది. గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు : ఈ తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆయా జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది

# చెంచు గిరిజన మహిళలకు ట్రస్ట్ బోర్డు సభ్యులుగా అవకాశాన్ని కల్పించి వారికి హక్కును కల్పించి శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారికి చెంచు గిరిజనులు ధన్యవాదాలు తెలిపారు...





**శ్రీశైలం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సుదీర్ఘంగా ఆదివాసి చెంచు గిరిజనులు పోరాట ఫలితమే గుండ్ల గంగమ్మకు ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెంచు గిరిజనులను గుర్తించి వారికి ఈ అవకాశం కల్పించి నందున వారికి తెలపడమైనది శ్రీశైలం నియోజకవర్గం లో కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం ఉపాధ్యక్షులు. కుడుముల వెంకటేశం వారు మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో చెంచులకు ప్రాధాన్యత కల్పించాలని టెస్ట్ బోర్డు సభ్యులుగా గిరిజన ఒక గిరిజనమహిళకు అవకాశాన్ని కల్పించాలని సుదీర్ఘంగా ఆందోళన ఫలితంగాప్రభుత్వంశ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శ్రీశైల పుణ్యక్షేత్రంలో చెంచు గిరిజనులకు ప్రాధాన్యత కల్పించేలా చూడాలనిచెంచు గిరిజనులు వారి సంఘాలు ఎన్నో ఏళ్ల తరబడి వారు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నారని వారు చెప్పటంతో చెంచులల్లో సీనియార్టీ కలిగిన మహిళ ఎవరు అని ప్రభుత్వం విచారణ జరిపించి శ్రీశైల పుణ్యక్షేత్రం పరిధిలో ఉన్న మేకల బండలో నివాసముంటున్న ఒక సాధారణమహిళ సీనియార్టీ పరంగా గుండ్ల గంగమ్మకు శ్రీశైల పుణ్యక్షేత్రంలో ట్రస్ట్ బోర్డు సభ్యురాలుగా ఈ అవకాశం కల్పించిన నియోజకవర్గ శాసనసభ్యులకు బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి చెంచు గిరిజనుల సంఘం ధన్యవాదాలు తెలియజేస్తూ. రేపు జరగబోయే ట్రస్ట్ బోర్డు ప్రమాణ శ్రీకారం సందర్భంగా నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులు ఆదివాసి చెంచు గిరిజనులకు ప్రాధాన్యత కల్పించాలి దేవుడి పల్లకి సేవలో ఉత్సవాల్లో చెంచు గిరిజనులకు అవకాశం కల్పించాలిఉద్యోగ ఉపాధితో పాటు శ్రీశైలం పుణ్యక్షేత్రం పరిధిలో ఉన్నటువంటి చెంచు గిరిజన గుడాలకు త్రాగునీరు వైద్యము కల్పించే విధంగాప్రణాళికచేయాలని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల సన్నిధిలో ఆదివాసి చెంచు గిరిజనులకి అత్యంత ప్రాధాన్యత కల్పించాలని దేవస్థానం ఎండోమెంట్ కమిషనర్ ఎండోమెంట్ మినిస్టర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివాసి కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షేమ సంఘం కార్యదర్శి. కుడుముల అంకన్న చెవుల మల్లికార్జున విటీడీఏ ప్రెసిడెంట్ కుడుముల చిన్నోడు. కుడుముల మల్లేశ్వరి. దాసరి. అంకన్న. భూమని రాజు. నాగన్న కొల్లమయ్య శివపార్తుల సంచి గిరిజన సంక్షేమ సంఘం తోకల కామేశ్వరి సిగుట్ల భ్రమరాంబ తోకల పార్వతి.బాబుమల్లికార్జున, శ్రీను, పోతమ్మ దర్గయ్య.తదితరులు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అధికారులతో శాసనసభ్యులు గొల్లపల్లి

**యానాం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యానాం ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్...బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 27 నాటికి మొంథా తీవ్ర తుఫాన్ గా మారి ఈనెల 28న కాకినాడ దగ్గర తీరం దాటుతున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందేనని,ఈ తీవ్ర తుఫాన్ ప్రభావం వల్ల గరిష్టంగా గంటకు 90-110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశాలు ఉన్న కారణంగా యానాం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు అవసరమైతే కానీ ఎవరు బయటికి రాకూడదని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని, తీరప్రాంత గ్రామాలు సావిత్రి నగర్,గిరియాం పేట,దరియాలతిప్ప దొమ్మటే పేట,ఫరంపేట, గ్రామాల ప్రజలు కొంతమంది గృహాలు శిధిలావ్యవస్థకు గురి అయ్యయాని అటువంటి వారు మరియు నూతనంగా గృహనిర్మాణం చేసుకుంటున్నవారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని, మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకూడదని గొల్లపల్లి తెలిపారు... ఇప్పటికే పరిపాలన అధికారి అంకిత్ కుమార్ అత్యవసరం కోసం కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు బోజనాలు ఏర్పాటుకు మరియు అత్యవసర సేవలకోసం ఆరోగ్య శాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని 24%శ%7 ఒక ప్రత్యేమైన బృందం పర్యవేక్షణలో ఉంటుందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఈ క్రింది కంట్రోల్ రూమ్ నెంబర్లకు 0884-



2321223, 2323200 ప్రజలు సమస్యను తెలపాలని శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ తెలిపారు. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు....

# సంగుపాలెం కోడూరు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు



## చందోలు ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో

**పిట్టల వాని పాలెం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పిట్టల వాని పాలెం మండలం లోని సంగుపాలెం కోడూరు గ్రామాల్లో చందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు



చేయుట జరిగినది తెలుగుజి మండల మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు ఈ సందర్భంగాచందోలు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శివకుమార్ ని అభినందించి పిట్టల వాని మండలంలో భద్రతకు వీరు చేస్తున్న కృషిని అభినందిస్తూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడా వీరి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు త్వరలో పూర్తి అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరా ద్వారా భద్రత, నిఘా, రియల్ టైమ్ పర్యవేక్షణ మరియు సంఘటనలను రికార్డ్ చేయడం వంటివి ఇళ్ళు, కార్యాలయాలు, వ్యాపారాలు మరియు పబ్లిక్ ప్రదేశాలలో నేరాలను నివారించడానికి, దొంగతనాలను ఆపడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు సాక్ష్యాలను అందించడానికి, మరియు అవాంఛిత కార్యకలాపాలను నివారించడానికి ఉపయోగపడతాయి ఈ సందర్భంగా తెలియజేశారు. ఆధునిక సీసీటీవీ కెమెరాలు పూర్తి చీకటిలో కూడా పనిచేస్తాయి మరియు 24/7 నిరంతర పర్యవేక్షణను అందిస్తాయి. రికార్డ్ చేయడం ద్వారా నేరస్థులను గుర్తించడానికి లేదా చట్టపరమైన చర్యలకు సాక్ష్యంగా ఉపయోగించవచ్చు అని తెలిపారు. గ్రామస్తులు చట్టాన్ని గౌరవించి భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని గ్రామస్తులను ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ ముఖ్య గమనిక

కొన్ని రోజుల నుండి వర్షాలు పడటం వల్ల విద్యుత్ శాఖ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ **(%APSPDCL%)** కొన్ని జాగ్రత్తలు సూచించింది. అవేంటో చూద్దాం.

వర్షాల్లో ఈ జాగ్రత్తలు తీసుకోండి!

1. తడిసిన కరెంట్ స్తంభాలను ముట్టుకోవద్దు.
2. విద్యుత్ లైన్‌కి తగులుతున్న చెట్లను ముట్టుకోవద్దు. చెట్లు కూడా షాక్ కొడతాయి.
3. విద్యుత్ లైన్‌కు చెట్టు కొమ్మలు తగిలితే, సంబంధిత అధికారికి కంప్లైంట్ ఇవ్వాలి.
4. పార్కులలో గానీ, స్టేడియంలో గానీ విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దు.
5. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో ముట్టుకోవద్దు.
6. బయట ఉండే లైట్లు నీటిలో తడవకుండా చూసుకోవాలి.
7. కరెంటుకు సంబంధించిన వస్తువులను తడి చేతులతో ముట్టుకోవద్దు.
8. చిన్న పిల్లలు కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలి.
9. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు.
10. గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దు.
11. ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ స్విచ్ ఆఫ్ చేసినా, నీటిని ముట్టుకోవద్దు. ప్లగ్ తీసిన తర్వాతే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టుకోవచ్చు.
12. ఉరుములు, మెరుపులతో వర్షం పడేటప్పుడు “డిష్ “ కనెక్షన్ తీసివేయాలి.
13. వర్షం పడుతున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్, కంప్యూటర్‌ల యొక్క స్విచ్‌లు ఆఫ్ చెయ్యాలి. లేదంటే వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది.
14. కరెంటు లైన్ కింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు.
15. ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైనా డ్యామేజ్ అయితే,



సంబంధిత అధికారి దృష్టికి తీసుకెళ్లాలి. ప్రతి కరెంటు వస్తువుకూ “ఎర్త్ “ తప్పనిసరిగా ఉండాలి. లేదంటే కరెంట్ షాక్ కొట్టగలదు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో ఆదివారం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా నాతవరం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంతకాల సేకరణ ప్రారంభోత్సవం చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం నియోజవర్గంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువస్తే దానిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి పేదల నడ్డి వేయడం దారుణమని దానికి మద్దతుగా ప్రజల వద్ద నుండి సంతకాల సేకరణ చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు నాతవరం మండలంలో ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లగుడు నాగేశ్వరరావు నాతవరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరక అప్పలరాజు శెట్టి లక్ష్మణమూర్తి అప్పి రెడ్డి మహేష్ అంకం రెడ్డి రమణ చింతకాయల సత్యనారాయణ బండారు నాయుడు చిటికెల రామకృష్ణ శెట్టి రాజుల నాయుడు పోలిరెడ్డి చినరాజు చెక్క జోగిరాజు మార్తి నారాయణమూర్తి ఈరుడి సత్యనారాయణ పైల పోతురాజు గొలగాని రాణి కొండ్రు సునీల్ వైఎస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**యర్రగొండపాలెం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం దేశ అభివృద్ధికి మూలమని,వైద్యం చేయించుకొని ఆర్థికస్థోమతతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చేస్తున్న సహాయం వెలకట్టలేనిదని అన్నారు.సహాయం పొందిన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని అన్నారు.అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ రకాల వ్యాధులతో ప్రైవేట్ వైద్యశాలలో వైద్య చికిత్సలు చేయించుకున్న 29 మందికి ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ. 23,27,678 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు,టిడిపి మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి,పోట్లు గోవిందు,మేకల వలరాజు,నాయకులు బివి సుబ్బారెడ్డి,మంత్రు నాయక్,శనగ నారాయణ రెడ్డి,వేగినాటి శ్రీనివాస్,మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# మొంతా తుఫాన్ తో జాగ్రత్త సుమీ!

## కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మొంతా తుఫాన్ తో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ మండల వాసులకు హెచ్చరికలు జారీ చేశారు. మొంతా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు ఎవరు కొండవాగులు, నదులు చెరువులు వంటి ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తుఫాను మూడు రోజులు పాటు దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు రాత్రి సమయాల్లో ప్రయాణాలు రద్దు చేసుకోవాలని తెలిపారు.మొంతా తుఫాన్ ప్రభావంతో భయంకరమైన గాలులు వర్షం వచ్చే సమయాల్లో విద్యుత్తు స్తంభాలు, పాడుబడిన భవనాలు, భారీ వృక్షాలు దగ్గర నిలబడి ఉండకూడదన్నారు. మండల ప్రజలకు ఎటువంటి అత్యవసర సమయాల్లోనైనా సహాయం కొరకు కొయ్యూరు పోలీస్ స్టేషన్ కి 9440904241 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# సీఐని సన్మానించిన ఏపీ జేఏసీ, ఎన్జీఓ రాష్ట్ర వర్క్ చార్జ్ నాయకులు



**యర్రగొండపాలెం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన కె. అజయ్ కమార్ ని ఏపీ జేఏసీ, ఏపీ ఎన్జీఓ రాష్ట్ర వర్క్ చార్జ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో రాష్ట్ర వర్క్ చార్జ్ వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందన్నారు.ముఖ్యంగా ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు సీహెచ్ రవి కుమార్, డివిజన్ సెక్రటరీ పోలబోయిన సుబ్బారావు, సుబ్బయ్య, కార్యదర్శి కాలావత్ రాములు నాయక్, యూడీసీ మాచర్ల ప్రసాద్, టి. శివ, ఎ.శివ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నేత కోడూరి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

## నేత్రదానం చేసిన కోడూరి వెంకట్రావు ఆదర్శనీయుడు... కే ఎస్ జవహర్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన టిడిపి నేత జగ్గంపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ ల తండ్రి వెంకట్రావు ఇటీవలే మరణించడంతో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్ పర్సన్ కె ఎస్ జవహర్ సీతానగరంలోని సత్యనారాయణ స్వగృహంలో వెంకట్రావు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం కోడూరి సత్యనారాయణ, శివరామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మరణానంతరం నేత్రదానం చేసిన కోడూరి వెంకట్రావుని స్మరించుకుంటూ అన్ని దానాల కన్నా నేత్రదానం చాలా గొప్పదని తాను మరణిస్తూ మరొకరికి చూపుని ప్రసాదించిన వెంకట్రావు ఆదర్శనీడని జవహర్ ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, తాతినేని నాగేశ్వరరావు, కుదప మురళీకృష్ణ, పిండి రెడ్డమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ గా ఇంద్ర జిత్తు కుమార్ కు బాధ్యతలు

## ఇంద్ర జిత్తు కుమార్ ఏఎస్ఐ గాపదోన్నతి

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఎస్ఐగా



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా చుండూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మత్తె ఇంద్రజిత్ కుమార్ కు ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు చుండూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు ఇదే చుండూరు పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి బాధ్యతలు చేపట్టారు పోలీస్ శాఖలో వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ అటు పోలీస్ శాఖలోనూ ఇటు గ్రామ ప్రజల మన్నలు పొందుతూ విశిష్ట సేవలు అందించారు ఇంద్రజిత్‌నేడు ఏఎస్ఐగా చుండూరు పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు ఈయన గతంలో పిట్టల వాని పాలెం మండలంలోనిచందోలు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ విధులు నిర్వహించారు మండల ప్రజలకు ఎంతో సుపరిచితులు ఏఎస్ఐ ఇంద్ర జిత్తు కుమార్ రాబోయే రోజుల్లో ఇంకా మరిన్ని ఉన్నతమైన బాధ్యతలు చేపట్టాలని ఆయనను పలువురు అభినందించారు

# ఆర్యవైశ్య జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్



**కాట్రేనికోన అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో కలం యోధులకు అభినందన మాల సన్మాన కార్యక్రమాన్ని శనివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజినల్ ఆఫీసు విజయవాడ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం లోని రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్లోని అన్ని జిల్లాల నుండి ఆర్యవైశ్య జర్నలిస్టులు ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులచేత అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు, హిందూ ధర్మ పరిరక్షకులు శ్రీ శివ స్వామీజీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు సీఎస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం కన్వీనర్ రవికుమార్ లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేను కోన మండలం గ్రేటర్ న్యూస్ రిపోర్టర్ గ్రంధి నానాజీ ని దృశాలవాలతో సన్మానించి మెమొంటోను అందజేయడం అని తెలియజేశారు.

# ముంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తమైన అధికార యంత్రాంగం







**కాకినాడ జిల్లా కిర్లంపూడి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కిర్లంపూడి మండలంలో పలు చోట్ల ఏలేరు కాలువ డామేజ్ అయిన ప్రదేశాలను, ముక్కోలు రెగ్యులేటర్ ను, రాజుపాలెం బ్రిడ్జి పరిస్థితిని ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి పరిశీలించిన పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి పలు చెక్ డాములు, బ్రిడ్జిలను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటూ తీసుకోవాలని జాగ్రత్తలను ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు కు తెలియజేస్తున్నారు. అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జె చిరంజీవి,ఎంపీడీవో బి హరికృష్ణ,ఏవో ఎన్ సుధా మాధురి,ఏఈవో ఆకుల సురేష్ తదితర అధికారులతో పాటు ముక్కోలు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ రవి కుమార్ కు సత్కారం..



**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ లో వాసవి ఇంటరనేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగినవైశ్య జర్నలిస్ట్ ల సన్మాన సభలో సీనియర్ జర్నలిస్ట్ రవి కుమార్ కు సత్కారం..

## రాజమండ్రి ఆర్యవైశ్య జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ కు ఘన సన్మానం



**రాజమహేంద్రవరం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** విజయవాడ వాసవి క్లబ్ భవనంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో కలంకౌంటర్ దినపత్రిక అధినేత, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రవికుమార్ స్ఫూర్తితో ఆర్యవైశ్య జర్నలిస్టులందరని ఘనంగా సన్మానించారు. దీనిలో భాగంగా రాజమండ్రికి చెందిన సీనియర్ జర్నలిస్టులు వెలుగూరి రవి కుమార్,అత్తులూరి కిషోర్, ఫోటోగ్రాఫర్ నల్లమిల్లి సుబ్బారావు ఘన సన్మానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విశిష్టత అతిథిగా పాల్గొన్న పరమ పూజ్య శివ స్వామీజీ ఆర్యవైశ్య సోదరులను తన ప్రసంగం ద్వారా ఉత్తేజపరిచారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు శిద్దా సూర్య ప్రకాష్, వాసవి క్లబ్ నాయకులు ఆర్యవైశ్య జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు.

## నాటు సారా పిలుపును ధ్వంసం చేసిన నాతవరం పోలీసులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పెదిమి కొండ వద్ద సుమారు 400 లీటర్ల సారాయి తయారు చేయడానికి ఉంచిన పులుపును ఆదివారం నాతవరం పోలీసులు ధ్వంసం చేశారు సారా తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన సామాగ్రి కూడా ధ్వంసం చేశారు నాతవరం మండల పోలీస్ స్టేషన్ సభ ఇన్స్పెక్టర్ వై తారకశ్వరరావు మాట్లాడుతూ సారాయి విక్రయించిన తయారుచేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## నాతవరం నుండి తాండవ రోడ్డుకి అంచనా వ్యయం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల నాతవరం నుండి తాండ్ర రోడ్డుకి రూ 6.34 కోట్లు అంచనా వ్యయంతో పై అధికారులకు పంపమని నర్సీపట్నం రోడ్లు భవనాల ఏఈ ఎస్ ఎల్ నాయుడు తెలిపారు అధికారుల నుండి పర్మిషన్ వచ్చిన వెంటనే నాతవరం నుండి తాండవ వరకు రోడ్డు పనులు మొదలు పెడతామని వారు తెలిపారు

## తీర ప్రాంత మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు చేర్చండి: జిల్లా కలెక్టర్ ఆదేశం



**కాట్రేనికోన అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలంలోని తీర ప్రాంత మత్స్యకార ప్రజలను తుఫాన్ షెల్టర్లకు చేర్చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని బలుసు తిప్ప తుపాన్ షెల్టర్ ను ఆయన పరిశీలించారు. మగసాని తిప్ప గ్రామ ప్రజలతోపాటు తాటాకు ఇళ్లలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన అన్నారు. తక్షణం ఆయా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేయాలనిఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మమ్మీ, తాసిల్దార్ కిరణ్, ఎస్సై అవినాష్ తదితరులు ఉన్నారు.

## వాసం దొర వివాహ వేడుక లో పాల్గొన్న మురళిరాజు




**ప్రత్తిపాడు అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ధర్మవరం రాజగోపాల్ స్వామి గుడి వద్ద జరుగుచున్న ధర్మవరం గ్రామానికి చెందిన వాసం సత్తిబాబు కుమారుడు దొర వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు , కోలా తాతబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు నల్ల వెంకటేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పినిపే శ్రీకాంత్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ముద్రగడ గిరిబాబు







**ప్రత్తిపాడు అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అమలాపురంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు అమలాపురం వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ జన్మదిన వేడుకల్లో పాల్గున్న మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ ని, కొత్తపేట వైసీపీ ఇన్ ఛార్జ్ చిర్ల జగ్గిరెడ్డి ని వైసీపీ రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి ని, వైసీపీ నాయుకులు, పిల్లి సూర్య ప్రకాష్ ని, దవులూరి దొరబాబు ని, జక్కంపూడి గణేష్ ని, తోట రాంజీ ని, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కలిశారు.

## శ్రీశైల దేవస్థానంలో శ్రీ స్వామి అమ్మ వార్లకువఊయలసేవ





**శ్రీశైలం అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించారు. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది. శ్రీశైల దేవస్థానం కార్య యం శ్రీనివాసులు తెలిపారు

# ఆర్థిక విధ్వంసం.. అవినీతి..దోపిడీ తప్ప... పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణపై జగన్ అవగాహన శూన్యం : మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చంద్రబాబు, లోకేశ్ తలపెట్టిన పెట్టుబడుల ఆకర్షణా యజ్ఞాన్ని అడ్డుకోవాలన్నదే జగన్ కుట్ర .**

**యూఏఈ, ఆస్ట్రేలియా పర్యటనల్లో రాష్ట్ర వనరులు, అవకాశాలు, ప్రభుత్వ విధానాల వివరణతో ఇరువురూ పెట్టుబడిదారుల మనసు గెలిచారు**

**జగన్ ఆర్థిక విధ్వంసాన్ని సరిచేసి కేవలం 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడమే అందుకు నిదర్శనం..**



**చిలకలూరిపేట అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేశ, విదేశీ పెట్టుబడుల ఆకర్షణతో రాష్ట్ర పురోగతి, యువతకు ఉపాధి కల్పన, ప్రజలకు సంపద పంపిణీయే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నిర్విరామ కృషి చేస్తున్నారు. తాజాగా ముఖ్యమంత్రి యూఏఈలో, లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించి, రాష్ట్రంలోని వనరులు, అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించి, పారిశ్రామికవేత్తలను మెప్పించడంలో విజయం సాధించారు. ఏపీ పేరు ప్రఖ్యాతులు బ్రాండ్ ను అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడంలో ఇరువురూ ఒకరితో ఒకరు పోటీ పడుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం నేరుగా కల్పించే అవకాశాలు, భూకేటాయింపులు, పారిశ్రామిక పాలసీల వివరాలు, ప్రోత్సాహకాల గురించి తెలియచేస్తూ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతే తమ గమ్యమని చాటిచెబుతున్నారు. కేవలం 16 నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణే వారి పనితీరుకు నిలువెత్తుసాక్ష్యం. ఆ క్రమంలో వారు సాధించిన మరో అతిపెద్ద విజయమే విశాఖలో గూగుల్ డేటా సెంటర్, ఏఐ హబ్ ఏర్పాటు. పెట్టుబడిలో "ట్యాక్స్ రిట్రోస్పెక్టివ్ విధానం ఉండకపోవడం" వంటి ఒప్పందాలతో పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు ఆకర్షించడంలో లోకేశ్ వేగంగా స్పందిస్తున్నారు. ప్రపంచంతో పోటీపడుతూ పెట్టుబడుల ఆకర్షణలో మునిగి తేలుతున్న చంద్రబాబు, లోకేశ్ ల పనితీరుతో వారు తమ లక్ష్యాలను తేలికగా సాధించి, ఇచ్చిన హామీ ప్రకారం 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తారనే గట్టి నమ్మకం రాష్ట్రయువతలో నానాటికీ బలపడుతోంది.

**ఆకర్షణా యజ్ఞాన్ని అడ్డుకోవాలన్నదే జగన్ కుట్ర....**

చంద్రబాబు లోకేశ్ ల నిర్విరామ కృషి ఫలిస్తే.. తన విద్వేష, విష రాజకీయాలకు కాలం చెల్లుతుందన్న ఆందోళన జగన్ ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. చంద్రబాబు, లోకేశ్ తలపెట్టిన పెట్టుబడుల ఆకర్షణా యజ్ఞాన్ని అడ్డుకోవాలనే ఏకైక లక్ష్యంతో జగన్ కుట్రలు చేస్తున్నాడు. ఆ క్రమంలోనే ఇటీవల మీడియా సమావేశం పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబే లక్ష్యంగా మతిలేని విమర్శలు చేశాడు. అసత్యాలు, అబద్ధాలతో ప్రజలు నవ్వుతున్నారనే సోయికూడా లేకుండా ఉమ్మడి ఏపీని ప్రగతిపథాన నిలిపిన ఐటీ విప్లవం సహా.. మొన్నటి గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం వరకు అన్నీ తనకుటుంబ ఘనతలుగా చెప్పుకునే ప్రయత్నం చేశాడు. రాష్ట్రానికి పరిశ్రమలు..పెట్టుబడులు వచ్చి, యువతకు మేలు జగన్ కు ఎప్పటికీ మింగుడుపడవని అతని ప్రవర్తన, ఆలోచనావైఖరే తెలియచేస్తున్నాయి. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెట్టుబడుల పేరిట మొక్కుబడిగా చేసిన విదేశీ పర్యటనలు.. తూతూమంత్రంగా చేపట్టిన దావోస్ పర్యటన ఫలితాలు, కోడి..గుడ్డు కథలే అందుకు నిదర్శనం. 2019-24 మధ్య రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమల కంటే జగన్ భయపెట్టి తరిమేసినవే ఎక్కువ. తన అవినీతి విధానాల్లో భాగంగా రాష్ట్రంలోని పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తల్ని జేట్యాక్స్ తో భయపెట్టిన జగన్ మార్క్ విధ్వంస పాలన రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీయగా.. పొరుగురాష్ట్రాలకు మేలుచేసిందనే చెప్పాలి. ఏపీ పేరు వింటేనే దేశీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు బెంబేలెత్తిపోయే వాతావరణం తీసుకొచ్చిన ఘనుడు జగన్. అలాంటి వ్యక్తి తాను..తన తండ్రే తెలుగు రాష్ట్రాలను ఉద్ధరించాము. ప్రజల్ని బాగుచేశామని చెప్పడం ఆయన సిగ్గుమాలిన తనమనే చెప్పాలి. ఆర్థిక నేరాలు..%ూ%.అవినీతి.. దోపిడీపై ఉన్న అవగాహన.. ఆలోచన, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి.. పెట్టుబడుల ఆకర్షణపై లేదనేది ప్రజలెరిగిన వాస్తవం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## ప్రత్తిపాడు నియోజవర్గ సిబిఎన్ ఆర్మీ అధ్యక్షులు ఏళ్ల జగదీష్ దంపతులు వారి గోడౌన్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు



**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 26 ):** ప్రత్తిపాడు (మండలం)లో జగదీష్ గోడౌన్ ప్రాంగణంలో నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ అధ్యక్షులు, నియోజకవర్గ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ యాళ్ల జగదీశ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి వైభవంగా హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమంతో పాటు నవగ్రహ హోమం, సుదర్శన హోమం, మహా మృత్యుంజయ హోమం వంటి అనేక పవిత్ర యజ్ఞాలు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించబడ్డాయి. హోమాలలో వివిధ రకాల పుష్పాలు, పత్రాలు, పండ్లు, ధాన్యాలు, ద్రవ్యాలు ఉపయోగించి సంపూర్ణ పూజా విధానాలు అనుసరించారు. పండితులు సాంప్రదాయ ప్రకారం గణపతి ప్రథమ పూజ, నవగ్రహ ఆవాహన, రుద్ర అభిషేకం, చండీ పఠనం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ , స్థానిక నాయకులు, కార్యకర్తలు బంధువులు పాల్గొని హోమాలలో భాగస్వాములు అయ్యారు...

## గంటా సత్యనారాయణ 6వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు



**ప్రత్తిపాడు, (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 26):** ప్రత్తిపాడు మండలం లంపకలోవలో మాజీ సొసైటీ అధ్యక్షుడు గొంతిన సురేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ గంటా సత్యనారాయణ 6 వ వర్ధంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులు,అభిమానులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లంపకలోవ సర్పంచిగా 2 పర్యాయాలు,లంపకలోవ సొసైటీ అధ్యక్షుడిగా 3 పర్యాయాలు పనిచేసి గ్రామ అభివృద్ధికి,రైతుల అభివృద్ధికి ఎనలేని కృషిచేసి,ప్రజా నాయకుడిగా పేరుపొంది,ఉత్తమ సేవలు అందించిన దివంగత నేత గంటా సత్యనారాయణ సేవలను ఈ సందర్బంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత గంటా సత్యనారాయణ కుటుంబ సభ్యులు గంటా మహాలక్ష్మిరావు,గంటా రాంబాబు, గంటా శ్రీను,గంటా గంగబాబుతో పాటు పలువురు అభిమానులు పాల్గొని ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించి స్మరించుకున్నారు.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నటరాజ డాన్స్ అకాడమీ, కడప వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీగణనాథమ్, మూషికవాహన, శివశివ శంకరా,ఓం నమశ్శివాయా, ప్రణవాలయ, అఖిలాండేశ్వరి, ఓంకారరూపిణి, శంభో శివశంభో తదితర గీతాలకు శరణ్య, హేమవర్ణిక, బాలయోగి, సిరినందన్, అనిత, హిమబిందు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అని శ్రీశైల దేవస్థానం కార్య నిర్వహణ అధికారి యం శ్రీనివాసులు తెలిపారు.

## అప్పునుండి తప్పించుకునేందుకే అక్రమ ఆరోపణలు



**ఆలేరు అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** తన వద్ద తీసుకున్న అప్పును ఎగ్గొట్టేందుకు ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన బిర్రు లక్ష్మీపతి దంపతులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, తనపై అక్రమ ఆరోపణలు చేస్తున్నారని ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన దడిగే రమేష్ ఆరోపించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అత్యధిక గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీరు లక్ష్మీపతి దంపతులు తమ కుటుంబ అవసరాల నిమిత్తం తన దగ్గర అప్పుగా తీసుకున్న వాటికి అప్పు పత్రం, చెక్కులు రాసి ఇచ్చారని చెప్పారు. అప్పు తీర్చేందుకు గడువు కూడా పెట్టినట్లు తెలిపారు. గడువు వచ్చిన తర్వాత తన అప్పు డబ్బులు ఇవ్వాలని వెళ్ళగా నాకు డబ్బులు ఇవ్వకపోగా నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తన దగ్గర తీసుకున్న అప్పును ఎగ్గొట్టేందుకు బిరుదు లక్ష్మీపతి వెనక ఉన్న కొంతమంది ఉసిగొలుపుతూ, తనపై కుట్రలు చేస్తూ, నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చౌకబారు కుట్రలకు, ఆరోపణలకు భయపడనని చెప్పారు. తను ఇచ్చిన డబ్బుల విషయంలో చట్ట ప్రకారం, న్యాయబద్ధంగా లక్ష్మీపతి పై చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. తన పరువుకు భంగం కలిగించి, నిరాధార ఆరోపణలు చేస్తున్న లక్ష్మీపతి కుటుంబ సభ్యులపై పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. లక్ష్మీపతి కుటుంబ సభ్యులు తమ అవసర నిమిత్తం తీసుకున్న అప్పుడు చెల్లించాలని వెళితే నా తనకు జాసినో లింకు పెడుతున్నారని ఆరోపించారు. నా ఎదుగుదలను చూసి, తనపై కుట్రలు పన్నుతూ బిర్రు లక్ష్మీపతి ద్వారా లేనిపోని ఆరోపణలు కొంతమంది చేయిస్తున్నారని ఆరోపించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. లక్ష్మీపతి కుటుంబ సభ్యులు తన దగ్గర అప్పు తీసుకున్నట్లు పూర్తి సాక్షాదారాలు ఉన్నాయని తెలిపారు. వెర్రు లక్ష్మీపతి తనకు ఇచ్చిన చెక్కు, ప్రాంసరీ నోటు లను ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో చూపించారు. తన దగ్గర ఉన్న ఆధారాలతో న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా పోరాడుతానని స్పష్టం చేశారు. తనపై లేనిపోని ఆరోపణలు మానుకోవాలని, లేకుంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు......

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి....




**ఆలేరు అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన ఇరుగదిండ్ల మల్లయ్య కుమారుడు నరేష్ నిజామాబాద్ లో మరణించిన విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా నరేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, తాజా మాజీ వై స్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, నాయకులు గాజుల దశరథ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గ్యాదపాక దీప, నాయకులు దారా బాలస్వామి, ముద్దేపాక గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు అచ్చిని బిక్షపతి, కామ్రాజ్ సురేష్, గాజుల కరుణాకర్, వడ్డెర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## కందుల శంకర్ మాదిగను పరామర్శించిన నల్ల....



**ఆలేరు అక్టోబర్ 26.(అఖండభూమి న్యూస్):** బీసీ రిజర్వేషన్ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 18న జరిగిన బందులో పాల్గొని గాయపడిన తొలి తరం ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కందుల శంకర్ మాదిగను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆదివారం నాడు పరామర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మంతపురి గ్రామంలోని శంకర్ నివాసానికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కందుల నర్సింగరావు మాదిగ, నాయకులు గట్టు రాములు మాదిగ, పుల్లూరి రవికుమార్ మాదిగ, శంకర్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....



## గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఇంజ ఫౌండేషన్ చైర్మన్....

**రాజపేట అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కాళ్ళపల్లి గ్రామానికి చెందిన కల్లెం రామస్వామి గౌడ్ ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మరణించిన విషయం తెలుసుకున్న ఇంజ నరసయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్ ఆదివారం నాడు రామస్వామి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని రామస్వామి కుటుంబ సభ్యులు కల్లెం తిరుపతి గౌడ్, సిద్ధులు గౌడులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీర్ల ఫౌండేషన్ నుండి బియ్యాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లెం పాండు గౌడు, ఇంజ దాసు, కాకల్ల బాల నరసయ్య, కల్లెం రామ నరసయ్య గౌడ్, తిరుపతి గౌడ్, బిక్షపతి గౌడ్, ఆంజనేయులు గౌడ్, గణేష్ గౌడ్, రాజు గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, చేర్యాల నరేష్, పెంట పుండరీకం, మంగలి అంజయ్య, కాకల్ల స్వామి, కల్లెం చింటూ గౌడ్, ఇంజ ఐలయ్య, ఏసు, శ్రీరాములు, స్టీఫెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, చేర్యాల వినోద్, ఇంజ మల్లయ్య, వట్టిపల్లి అబ్బయ్య, ఇంజ నవీన్, కరుణాకర్, సాయి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, నాయకులు సుధాకర్, రఘు, తదితరులు పాల్గొన్నారు....

# రైతు బిడ్డ: తాండా నుండి అమెరికా వరకు

- శంకర్ సలావత్ స్ఫూర్తిదాయక సేవా ప్రయాణం
- ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, సంక్షేమానికి లక్షలలో విరాళం
- కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం రెడ్డిపేట తండాకు చెందిన శంకర్ సలావత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఎవరైనా కష్టపడే చదివి డబ్బు సంపాదించి తన కుటుంబం తరతరాలు తిన్న తరగని ఆస్తిని సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకునే ఈ రోజుల్లో తన సంపాదించే దాంట్లో సైతం నలుగురికి సహాయం చేయాలని ఉద్దేశంతో శంకర్ తన ప్రయాణాన్ని ప్రారంభించారు. విద్య, కృషి, కరుణ, పట్టుదల ఒక జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజంలోని ఇతరుల జీవితాన్ని కూడా ఎలా మార్చగలదో శంకర్ సలావత్ కథ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలం రెడ్డిపేట తాండాలో ఒక సాధారణ చిన్న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శంకర్ తన తొలినాళ్ళలో గేదెలను మేపుతూ గడిపాడు, నేడు అతను అమెరికా లో సాఫ్టవేర్ ఇంజినీర్, ప్రపంచ కమ్యూనిటీ నాయకుడిగా సేవలందిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంతో పాటు విదేశాలలో విద్య, ఆరోగ్య సంరక్షణ, సంస్కృతి, సంక్షేమానికి లక్షలలో విరాళం ఇచ్చాడు. రెడ్డిపేట తండాకు చెందిన నిరుపేద రైతు దంపతులైన కిషన్ నాయక్, పంగి బాయి సలావత్ల ఏడుగురు సంతానంలో శంకర్ ఐదవవాడు, కష్టపడి పనిచేసే తండ్రి పశువులు, వ్యవసాయ పనులు చేసుకొనేవారు, అతని తల్లి సీజన్లో తలపై కూరగాయల బుట్టతో ప్రతిరోజూ దాదాపు 3 కిలోమీటర్లు నడిచేది, వారానికి కేవలం 200 నుండి 300 రూపాయలు సంపాదించేవారు. తన కొడుకు శంకర్ పశువులు, వ్యవసాయ పనులకు పనికి రాడు అని నమ్మి అతని తల్లి వారి జీవితాన్ని మార్చే నిర్ణయం తీసుకుంది. పొలాల్లోకి వెళ్లడానికి బదులుగా అతన్ని పాఠశాలకు పంపాలనే సంకల్పంతో అతడిని చదువుకు పరిచయం







చేశారు. ఆ ఒక్క దార్శనికత శంకర్ జీవితాన్నే మార్చివేసింది, అది ఈ రోజు చాలా మందికి స్ఫూర్తినిస్తుంది.

విద్యా ఫీజులు, స్థానిక పాఠశాలకు మద్దతు 3.4 లక్షలు: రెడ్డిపెట్ తండా, తెలంగాణ లోని ఇతర ప్రాంతాల్లో స్కూల్ ప్రొజెక్టర్లు, ప్రింటర్లు, వాటర్ ఫిల్టర్లు ఇవ్వడంబీ గ్రామీణ పాఠశాలలకు ఆట సామగ్రి, యాక్టివిటీ టూల్స్, ఆకాంక్ష కలిగిన అథ్లెట్లకు మద్దతు, పేద మెడికల్ విద్యార్థులకు సహాయం, ఇంజనీర్ విద్యార్థుల ఫీజులు, మెంటారింగ్, కమ్యూనిటీ నాన్ ప్రాఫిట్ సంస్థలకు సపోర్ట్ మొదలైన వాటికి సహాయ సహకారాలను అందిస్తున్నారు.

### కోవిడ్ ఉపశమన, సంక్షేమం 1.2 లక్షలు

కోవిడ్ 19 రిలీఫ్ కిట్స్ పంపిణీ, కుటుంబాలకు అత్యవసర ఆర్థిక సహాయం.

జాతీయ అంతర్జాతీయ సేవలు: ( ఎక్సెల్ ) ఈకల్ విద్యాలయం - 6 లక్షలకు పైగా అమెరికా చాప్టర్ వైస్ ప్రెసిడెంట్గా, శంకర్ భారతదేశం, నేపాల్, భూటాన్లోని 1.3 లక్షలకు పైగా మారుమూల పాఠశాలలకు విద్య, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యతను తీసుకువచ్చే ఉద్యమం అయిన ఈకల్ విద్యాలయకు మద్దతు ఇస్తున్నారు. ఒక పిల్లవాడు పాఠశాలకు వెళ్లలేకపోతే, పాఠశాల తప్పనిసరిగా ఆ పిల్లవాడి వద్దకు వెళ్ళాలి. స్వామి వివేకానంద ప్రేరణ

గ్లోబల్ గోర్స్ అసోసియేషన్ ( జి జి ఏ ) - 9 లక్షలు: భారత్ యొక్క విదేశీ ఎన్నారై మూలాలను ఏకం చేసే ప్రపంచ వేదిక అయిన జి జి ఏ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు యూఎస్, కెనడా, యూకే, ఆస్ట్రేలియా ఇతర దేశాలలోని గోర్, బంజారాలు, లంబాడీలు, జి జి ఏ సంస్కృతి, సమాజ సేవ చేస్తూ విద్యను ప్రోత్సహిస్తుంది, అమెరికా, కెనడాలో మొట్టమొదటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, తీజ్ ఉత్సవాలను 2016 లో ప్రారంభించారు. గ్రామీణ జీవితాన్ని అమెరికాలోని జీవితంతో పోల్చడం వల్ల పిల్లలు తమ మూలాలను, భవిష్యత్తును రూపొందించడంలో విద్య పాత్రను అభినందించడానికి సహాయపడుతుందని అతను నమ్ముతారు. గత 15-20 సంవత్సరాలలో సానుకూల మార్పును చూడటం పట్ల శంకర్ సంతోషం వక్తం చేస్తారు. గ్రామాల్లోని చాలా మంది తల్లిదండ్రులు ఇప్పుడు తమ పిల్లలను పాఠశాలకు పంపుతున్నారు. దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటున్నారు. ఇది దీర్ఘకాలిక పురోగతి వైపు ఒక శక్తివంతమైన అడుగు అని అతను నమ్ముతారు.

**యువతకు శంకర్ సందేశం:** విద్య అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది. మీ స్వంత జీవన నాణ్యతను మెరుగుపరచుకోవడానికి మాత్రమే కాకుండా, సమాజానికి సహాయం చేయడానికి కూడా ఉపయోగించండి, మనలో ప్రతి ఒక్కరికీ మెరుగైన భవిష్యత్తును సృష్టించే శక్తి ఉంది. భారతదేశం వంటి దేశంలో జన్మించడం మన అదృష్టం, ఇక్కడ విద్య ఎల్లప్పుడూ విలువలు, గౌరవం, 'సంస్కారం'తో ముడిపడి ఉంటుంది. మన మాతృభూమి కంటే మరే ఇతర భూమి గొప్పది కాదు, దాని ప్రతిరూపాన్ని మనం రక్షించుకోవాలి. విలువలు, వినయంతో పాతుకుపోయిన స్థిర జీవితాన్ని గడపండి, ధర్మాన్ని అనుసరించడంలో, మీ విధిని నిజాయితీగా నిర్వర్తించి జీవితంలో నమ్మకం ఉంచాలని శంకర్ పేర్కొన్నారు.

# దూడల వెంకన్న పోరాట వారసత్వాన్ని ఎలుగెత్తి చాటడమే నిజమైన నివాళులు



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్....

**ఆలేరు అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** దోపిడి రహిత సమసమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషిచేసిన అమరవీరుడు దూడల వెంకన్న పోరాట వారసత్వాన్ని పార్టీ శ్రేణులు ఉనికి పుచ్చుకొని ప్రజా పోరాటాలను ముందుకు తీసుకువెళ్లాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన అమరజీవి దూడల వెంకన్న 36వ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన స్మారక స్థూపం ముందు, వెంకన్న చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక రాజకీయ, హార్దిక విధానాలను ఎండగడుతూ, పీడిత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే విప్లవ ప్రజారాజ్యాన్ని నిర్మించేందుకు వెంకన్న నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. దూడల వెంకన్న అమరవీరులు పట్టా నరసింహారెడ్డి, ధర్మ విఠల్ రెడ్డిల పోరాటస్ఫూర్తితో విప్లవోద్యమంలోకి ప్రవేశించి, ప్రగతిశీల యువజన సంఘం నాయకుడిగా, సిపిఐ ఎంఎల్ ఉద్యమంలో రైతాంగ ఉద్యమంలో కీలకంగా పాల్గొని రైతుల పక్షాన పోరాటాలు చేశారని చెప్పారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ, మత ప్రాతిపాదికన పాలన కొనసాగిస్తూ ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుందని మండిపడ్డారు. శ్రీరాముని స్ఫూర్తితోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయ్యిందని నిసిగ్గుగా దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లు ప్రకటించడం దురదృష్టకరమని అన్నారు. ఈ విధానం లౌకిక స్ఫూర్తికి భిన్నంగా మాట్లాడడమేనని ఆరోపించారు. ఈ దేశాన్ని, ప్రజలను మత ప్రాదిపాదికను నడిపించడానికి, ప్రజలను విభజించి పాలించడానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అత్యంత దుర్మార్గమైన చర్యలు భాగమేనని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి ద్వంద విధానాలను అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ కాకుండా, రాజ్యాంగంలో ఆర్టికల్ 31 ప్రకారం 9వ షెడ్యూల్ను సవరించకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదని తెలిసి కూడా బిజెపి ఆ ప్రయత్నం చేయకుండా బీసీలను మోసం చేస్తుందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే బిజెపి, కాంగ్రెస్పై సమాన స్థాయిలో వత్రీ తేవాలని డిమాండ్ చేశారు. ముందుగా పార్టీ జెండాను గ్రామ శాఖ కార్యదర్శి ఆయిల యాకయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు చీరబోయిన కొమురయ్య, పెండ్యాల శ్రీను, గాజుల వెంకటేష్, బత్తుల రాజిరెడ్డి, ఐల దశరథ, గిరి రామచందర్, మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, ఎలగందుల సిద్దులు, తమ్మడి అంజయ్య, ఆర్ ఉదయ్, సుంచు రాములు, ధారా యాదగిరి, చీరబోయిన బాలయ్య, నల్ల నర్సింహారావు, ఇక్కిరి బీరయ్య, కాండ్రాజు రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## కొమరం భీమ్ పోరాటాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి....


ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు....



**న్యూఢిల్లీ అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** దేశంలోని నేటి యువత ఆదివాసి పోరాట యోధులు కొమరం భీమ్ పోరాట చరిత్రను తెలుసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జరిగిన మన్కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆయన కొమరం భీమ్ పై ప్రశంసలు కురిపించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం దోపిడీ, నిజాం దురగతాలు పెరిగిపోయిన సమయంలో 20 సంవత్సరాల యుక్త వయసులో కొమరం భీమ్ ఎదురు తిరిగి ప్రజల హక్కుల కోసం పనిచేశారని కొనియాడారు. తన పోరాటంలో నిజాం అధికారిని చంపి, అరెస్టు నుండి తప్పించుకొని ప్రజల హక్కుల కోసం పోరాడారారని కొనియాడారు. ఆగస్టు 22న ఆయన జయంతి జరిగిందని గుర్తు చేశారు. ఎంతోమంది ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఆయన చరిత్రను నేటి యువత తెలుసుకొని, భవిష్యత్తు తరాలకు అందించాలని పిలుపునిచ్చారు....

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల





**తుర్కపల్లి అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మార్క సంధ్య వెంకటేష్ లు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం పట్టు వస్త్రాలు, మేకపోతును మార్క సంధ్య వెంకటేష్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆసరా, అండగా సంతోషకరమని అన్నారు. గత పదేళ్లు అనేక ప్రగల్భాల్ పలికిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఒక్క పేదవాడి సొంతింటి కల నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఎరుకల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు....

## యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపల్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ సేవలు మరువలేని

**యాదగిరిగుట్ట అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి నిలయం ఆయిన యాదగిరిగుట్ట మున్సిపల్ అభివృద్ధి కోసం 15 కోట్ల నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషిని మరువలేమని యాదగిరిగుట్ట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీ లకు 15 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలకు ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో యాదగిరిగుట్ట, ఆలేరు మున్సిపాలిటీలలోని రహదారులు, మురుగు కాల్వ వ్యవస్థ, పారిశుద్ధ్య సదుపాయాలు, విద్యుత్ విధి దీపాలు, ఇతర మౌలిక అవసరాల కోసం దోహదపడతాయని ఆశ భావవ్యక్తం చేశారు....

## కొనసాగుతున్న ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులతో కీలక చర్చలు....

తుది దశలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియమకాలు....



**హైదరాబాద్ అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా రాజకీయ చర్చలు వేగం పొంజుకున్నాయి. ఆదివారం నాడు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశాలలో పాల్గొన్నారు. జిల్లా, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియమకపై చర్చలు కొనసాగుతున్నాయి. శనివారం నాడు ఏఐసీసీ కార్యాలయంలో పరిశీలకులతో సమావేశాలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎంపికలో సోషల్ ఇంజనీరింగ్ ఫార్ములా కీలకంగా మారనుంది. ఇప్పటికే పలు రాష్ట్రాల కమిటీలు ఖరారు కాగా, అక్టోబర్ నెలాఖరులోగా తెలంగాణ డిసిసి అధ్యక్షుల ప్రకటన వెలువడే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది....

## ఎంబీబీఎస్ సీటు సాధించిన రఫీ ఉద్దీన్ ను సన్మానించిన తాజా మాజీ కౌన్సిలర్....



**భువనగిరి అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల 31 వ వార్డుకు చెందిన మహమ్మద్ రుక్నుద్దీన్ కుమారుడు మహమ్మద్ రఫీ భూద్దీన్ జాతీయస్థాయి నీటిలో మంచి మార్కులు సాధించి, ఎంబిబిఎస్ లో ఉచిత సీటు సాధించిన విషయం తెలుసుకున్న తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వెంకట్ నాయక్ ఆదివారం నాడు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఫీ ఉద్దీన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత ఆశయాలకు చేరేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మల్లయ్య, ముత్తయ్య, నరేందర్, జగదీష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.....

## గన్ సంస్కృతిని పోషించే యుపి, బీహార్ లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలను చూస్తున్నాం....

మాదకద్రవ్యాల సాంస్కృతిని పెంచి పోషించిన టీఆర్ఎస్ పాలనను చూశాము....

తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని చూస్తున్నాం....

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....



**హైదరాబాద్ అక్టోబర్ 26.(అఖండభూమి న్యూస్):** చైను స్నాచింగ్ చేసేవాడేనా, సెల్ ఫోన్స్ మ్యాచింగ్ చేసేవాడేనా, మాదకద్రవ్యాలను సరఫరా చేసేవాడైన అలవాటు మానుకోవాలి లేదా తెలంగాణ రాష్ట్రం వదిలి పారిపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇక్కడ యూపీ, బీహార్ రాష్ట్రాలలోని గన్ కల్చర్ కాదని, ఇక్కడ గన్ను పడితే ఎవడిదైనా గంటల్లోనే వెండి తీసే సాంస్కృతి నడుపుతోందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి నేరాలను నిర్మూలిస్తూ, రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలుతున్న తెలంగాణ పోలీసులను ఆయన అభినందించారు....

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....




**ఆలేరు అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల, బొమ్మలరామారం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహ వేడుకలు ఆదివారము నాడు వేరువేరు ప్రాంతాలలో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## స్వచ్ఛభారత్ లో భాగంగా మొక్కలు నాటిన ఫ్రెండ్స్ క్లబ్ ప్రతినిధులు.....




**ఆలేరు అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** స్వచ్ఛభారత్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో వివిధ రకాల పూలు, కాయల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు హాజరైతు మాట్లాడుతూ ఈనాడు మొక్కల ద్వారానే ప్రాణవాయువు అభివృద్ధి చెంది, వాతావరణ సమతుల్యం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి కార్యక్రమానికి గుర్తుగా ఒక మొక్కను నాటి, ఇంటింటా చెట్టు ఊరంతా వనంగా విరజిల్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, బజరంగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సీసా శివ, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, సభ్యులు పూల సూర్య కుమార్, యాట సందీప్, రాహుల్, ఈశ్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు శివ, కరుణాకర్, వాసు, బజరంగ్ యూత్ అసోసియేషన్, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజల కష్టార్జితాన్ని దోచి ఆదానికి అప్ప చెబుతున్న ప్రభుత్వం....



**న్యూఢిల్లీ అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** దేశంలోని కష్టజీవులు, శ్రామికులు, అన్ని వర్గాల ప్రజలు తమ కష్టార్జితాన్ని బీమా చేసుకుంటే తమ కుటుంబాలకు ధీమాగా ఉంటుందని భావించి పెట్టిన పెట్టుబడులను కేంద్ర ప్రభుత్వం 34 వేల కోట్ల రూపాయలను ఆదాని గ్రూప్ కు అప్పజెప్పింది. ఈ విషయాన్ని వాషింగ్టన్ పోస్ట్ బయట పెట్టడంతో అసలు నిజం వెలుగులోకి వచ్చింది. ఇటీవల అమెరికా కంపెనీ తరపు ప్రతినిధులు భారతదేశంలో లంచాలు ఇచ్చారని చేసిన ఆరోపణలతో ఆదాని గ్రూప్ తీవ్ర ఒడిదుడుకులకు లోనైన విషయం పాఠాలకు తెలిసిందే. ఆదానిని రక్షించేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల సొమ్మును ఆయనకు అప్పజెప్పి, రక్షించేందుకు చేసిన ప్రయత్నాలను వాషింగ్టన్ పోస్టు బయట పెట్టడంతో దేశంలో రాజకీయ దుమారం నెలకొన్నది. ఇప్పటికే ఆదాని గ్రూప్ అనేక ఆరోపణలలో ఇరుక్కుని, తన ప్రతిష్టను పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు భారత ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగజారడం దేశ ప్రజల భవిష్యత్తును నాశనం చేయడమేనని పలువురు ఆరోపించారు. ఇప్పటికే దేశ సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేందుకు ఆపరేషన్ కగారు పేరుతో అమాయక ఆదివాసి, గిరిజనులను మావోయిస్టులుగా ముద్ర వేసి మట్టుపెట్టే కార్యక్రమం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పరిణామాలకు బాధ్యత వహించి, తమ నిజాయితీని చాటుకోవాల్సిన బాధ్యత ఉందని అంటున్నారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం బహిరంగ ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు....

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్.....





**తుర్కపల్లి అక్టోబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని తిరుమలపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. ప్రతి చివరి ధాన్యం గింజలు కొనుగోలు చేసి, రైతులకు నాణ్యమైన ధరను చెల్లించి, రైతుల కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరిగిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దుబ్బాక మండలం లచ్చాపేట్ తిరుమల ఫంక్షన్ హాల్ లో దోమకొండ మండల వ్యవసాయ అధికారి మణిదీపిక -రాజగౌడ్ ల వివాహం వైభావంగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో దోమకొండ మాజీ జెడ్పిటీసీ తీగల తిరుమల్ గౌడ్ లు హాజరయ్యారు.నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో దోమకొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, ఆదెంశంకర్ రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 25 లక్షల నగదు బ్యాగ్ చోరీ




**వెల్దుర్తి / క్రిష్ణగిరి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి 44 పై ఉన్న అమకతాడు టోల్ గేట్ దగ్గర బస్ లో గుర్తు తెలియని వ్యక్తులు 25 లక్షల నగదు బ్యాగును దొంగలించారని ఎస్సై జి. కృష్ణమూర్తి తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని శిరోయ్ జిల్లా నాగని గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి వెండి ఆభరణాల వ్యాపారం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ పట్టణంలో నివసిస్తున్నారు. వ్యాపార రీత్యా 26వ తేదీన తెల్లవారుజామున 4 గంటలకు కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి ఏపీ 02 జెడ్ 0589 నంబర్ బస్సులో వెండి ఆభరణాలు తీసుకొని వచ్చేందుకు బెంగళూరుకు 25 లక్షల నగదు బ్యాగ్ తీసుకుని బయలుదేరాడు. బాధితుడు బస్సులో ప్రయాణిస్తూ నిద్రపోగా అదే బస్సులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు నగదు ఉన్న బ్యాగును తీసుకొని అమకతాడు టోల్ గేట్ దగ్గర బస్ దిగి వెళ్లారు. దీంతో బస్సు డ్రైవరు బస్సును పక్కకు నిలిపి బస్సులో ఉన్న ప్రయాణికులను నిద్రలేపి తమ బ్యాగులను చెక్ చేసుకోవాలని సూచించడంతో బాధితుడు ప్రవీణ్ తన డబ్బు బ్యాగు కనిపించడం లేదని చెప్పాడు. బాధితుడు ప్రవీణ్ ఆదివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై జి.కృష్ణమూర్తి కేసు నమోదు చేయగా సిఐ మధుసూదన్ రావు దర్యాప్తు చేపట్టారు.

## షుగర్ లెవల్స్‌ను అద్భుతంగా తగ్గించే ఆయుర్వేద చిట్కాలు.. రోజూ వీటిని పాటించండి..!




టైప్ 2 డయాబెటిస్ సమస్య ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ప్రస్తుతం చాలా మందికి టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే షుగర్ వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అధికంగా బరువు ఉండడం, శారీరక శ్రమ చేయకపోవడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు ఉండడం, రోజూ గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, ఆహారం అతిగా తినడం, నిద్రలేమి వంటి అనేక కారణాల వల్ల టైప్ 2 డయాబెటిస్ వస్తోంది. ఈ వ్యాధి వచ్చిన వారు డాక్టర్ సూచన మేరకు క్రమం తప్పకుండా మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే సరైన జీవనశైలిని పాటించాలి. దీంతో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అయితే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి పలు ఆయుర్వేద చిట్కాలు కూడా ఎంతగానో పనిచేస్తాయి.

### కాకరకాయ, దాల్చిన చెక్క..

టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు కాకరకాయను రోజూ తినాల్సి ఉంటుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయడంలో కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుంది. అయితే దీన్ని రోజూ తినాలంటే ఇబ్బందిగా ఉంటుంది. కనుక దీన్ని జ్యూస్ లేదా ట్యాబ్లెట్లు, పొడి రూపంలో తీసుకోవచ్చు. ఇలా తీసుకున్నా కూడా మేలు జరుగుతుంది. కాకరకాయ జ్యూస్ అయితే రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి 30 నిమిషాల ముందు 30 ఎంఎల్ మోతాదులో తాగాల్సి ఉంటుంది. కాకర కాయ ట్యాబ్లెట్లను ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 లేదా 2 వేసుకోవచ్చు. లేదా కాకరకాయ పొడిని నీటిలో కలిపి కూగా తాగవచ్చు. ఇలా ఈ చిట్కాను పాటిస్తుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే వంటల్లో వాడే దాల్చిన చెక్కను తింటున్నా కూడా షుగర్‌ను కంట్రోల్ చేయవచ్చు. ఇందుకు గాను దాల్చిన చెక్క వేసి మరిగించిన నీళ్లను రోజూ తాగాలి. లేదా దాల్చిన చెక్క పొడిని కూడా ఆహారాలపై చల్లి తినవచ్చు. ఇలా చేస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

### మెంతులు, ఉసిరికాయ..

షుగర్‌ను తగ్గించడంలో మెంతులు కూడా బాగానే పనిచేస్తాయి. నిత్యం ఉదయాన్నే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ మెంతుల పొడిని కలుపుకుని తాగితే డయాబెటిస్ తగ్గుతుంది. లేదా 1 టేబుల్ స్పూన్ మెంతులను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయాన్నే వాటిని తినాలి. అనంతరం వాటిని నానబెట్టిన నీటిని తాగాలి. ఇలా రోజూ చేస్తున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అదేవిధంగా నిత్యం ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో ఉసిరికాయ రసం తాగాలి. లేదా పూటకు రెండు లేదా మూడు ఉసిరికాయలను అలాగే తినవచ్చు. ఉసిరికాయల నుంచి తీసిన పదార్థాలతో చేసిన ట్యాబ్లెట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. వాటిని కూడా డాక్టర్ సూచన మేరకు వాడుకోవచ్చు. దీని వల్ల షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

### తిప్పతీగ, రాగి నీళ్లు..

షుగర్‌ను తగ్గించేందుకు తిప్పతీగ కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ఈ మొక్క మన చుట్టూ పరిసరాల్లో పెరుగుతుంది. ఈ మొక్క ఆకుల నుంచి రసం తీసి తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. తిప్పతీగ రసం మనకు మార్కెట్‌లో మందుల షాపుల్లోనూ లభిస్తుంది. తిప్పతీగ రసం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలాగే రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను రోజూ తాగడం వల్ల కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. రాత్రంతా రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను ఒక గ్లాస్ మోతాదులో మరుసటి రోజు ఉదయం పరగడుపునే తాగుతుండాలి. ఇలా రోజూ చేస్తుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ విధంగా ఆయా ఆయుర్వేద చిట్కాలను రోజూ పాటిస్తుంటే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం. రైతుల పక్షాన




ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదు," అని అన్నారు. తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది," అని చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ ,మోతి రామ్ నాయక్, కొత్త నరసింహులు, ముధం అరుణ్ కుమార్, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ రోగులను పరామర్శించిన జిల్లా వైద్య అధికారి ఎల్. భాస్కర్

**డెంగు మలేరియా రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచనలు..**

**గ్రామపంచాయతీలలో శానిటేషన్ తెలియలేక పోవడంతోనే విష జ్వరాలు ప్రబలుతున్నాయి డిపిఓ కు సూచనలు...**

**మండలంలో మూడు గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు..**









**వెల్దుర్తి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండలంలోని అల్లు గుండు, బోయినపల్లి, వెల్దుర్తి గ్రామపంచాయతీలలో డెంగ్యూ, విష జ్వరాలు వస్తున్నాడంతో ఆదివారం అఖండ భూమి దినపత్రికలో వచ్చిన వార్తకు జిల్లా అధికారులు స్పందించారు దీంతో జిల్లా వైద్యాధికారి ఎల్. భాస్కర్ ఆదివారం వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి రోగుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విధానాన్ని పరిశీలించి, అవసరమైన ఔషధాలు, బెడ్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేదో పరిశీలించారు.

### డెంగ్యూ, మలేరియా రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచన

జిల్లా వైద్యాధికారి ఎల్. భాస్కర్ వైద్యులతో సమావేశమై మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండి, ప్రతి కేసును జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల్లో సర్వేలు నిర్వహించి, అనుమానాస్పద రోగులను గుర్తించి వెంటనే పరీక్షలు చేయాలని ఆదేశించారు.

### గ్రామపంచాయతీలలో శానిటేషన్ చర్యలు లేకపోవడంతోనే విష జ్వరాలు ప్రబలినట్లు డిపిఓ కు సూచించిన డిఎంహెచ్వో

డిఎంహెచ్వో మాట్లాడుతూ పంచాయతీలలో శానిటేషన్ సరిగా నిర్వహించకపోవడం వల్లే డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్నాయని డిపిఓకి సూచించారు. గ్రామాల్లో చెత్త గుంతలు, నిల్వ నీటిని వెంటనే తొలగించాలని, లార్వా వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత లోపిస్తే జ్వరాల ప్రబలతను నియంత్రించడం కష్టం అని హెచ్చరించారు.



### మెడికల్ క్యాంపుకు మాత్రమే పరిమితమైన జిల్లా పంచాయతీ అధికారి

మండలంలోని మూడు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినప్పటికీ జిల్లా పంచాయతీ అధికారి వెల్దుర్తి క్యాంపుకు మాత్రమే హాజరై, ఇతర గ్రామాల పరిస్థితులను పరిశీలించకుండా వెళ్లిపోవడం విశేషంగా మారింది. అధికారులు ప్రజా సమస్యలపై సీరియస్‌గా స్పందించాలని, కేవలం ప్రదర్శనకు హాజరవ్వడం కంటే ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలని స్థానికులు వ్యాఖ్యానించారు.

### మండలంలో మూడు గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు

డెంగ్యూ, విష జ్వరాల ప్రబలత నేపథ్యంలో వెల్దుర్తి మండలంలోని అల్లు గుండు, బోయినపల్లి, వెల్దుర్తి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపుల్లో వైద్యులు ప్రజలకు ఉచిత చికిత్స అందిస్తూ, జ్వరాల నివారణపై అవగాహన కల్పించారు. రోగులకు మందులు, అవసరమైన టెస్టులు ఉచితంగా నిర్వహించారు.

### వైద్యాధికారుల పైన ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా వైద్యాధికారి ఎల్. భాస్కర్

వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన శానిటేషన్ లేకపోవడం, రోగుల నిర్వహణలో నిర్లక్ష్యం కనబరచిన వైద్య సిబ్బందిపై జిల్లా వైద్యాధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డెంగ్యూ రోగులను సమయానికి చికిత్స చేయాలని, దోమల పెరుగుదల నియంత్రణలో వైద్య విభాగం సమన్వయంగా పనిచేయాలని ఆదేశించారు.

### ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సూచనలు

జిల్లా వైద్యాధికారి ఎల్. భాస్కర్ ప్రజలకు సూచిస్తూ, "ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి. నిల్వ నీరు లేకుండా చూడాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, నీటి బిందెల్లో నిల్వ నీరు ఉండకుండా జాగ్రత్త పడాలి. డెంగ్యూ దోమలు మంచి నీటిలోనే వృద్ధి చెందుతాయి" అని అన్నారు.పగలు కుట్టే దోమలే డెంగ్యూ వ్యాప్తికి కారణమని ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి టి వెంకటేశ్వర్లు, మలేరియా అధికారి నూకరాజు, డాక్టర్ భువన తేజ, రామలకోట సిఎస్సి శ్రీవాణి, మోహన్ తదితరులు ఉన్నారు.

# ఆడ వేషంలో ఒసామా బిన్ లాడెన్ తప్పించుకున్నాడు: మాజీ సీఐఏ ఆఫీసర్




న్యూఢిల్లీ: అమెరికాలో జరిగిన సెప్టెంబర్ లెవన్ దాడుల్లో కీలక సూత్రధారి అయిన ఆల్‌ఖయిదా వ్యవస్థాపకుడు ఒసామా బెన్ లాడెన్ తప్పించుకునే క్రమంలో ఆడవేషంలో పరారీ అయినట్లు మాజీ సీఐఏ ఆఫీసర్(%జుఇ జఞూ ాటటఱవతీ% ) జాన్ కిరియాకౌ తెలిపారు. తోరా బోరా గుహల నుంచి ఒసామా బిన్ లాడెన్ ఆడ వేషంలో తప్పించుకున్నట్లు ఆయన చెప్పారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. జాన్ రికియాకౌ సీఐఏలో 15 ఏళ్ల పాటు సేవలందించారు. పాకిస్థాన్‌లో కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్స్ నిర్వహించారు. 2001, సెప్టెంబర్ 11వ తేదీన అమెరికాపై ఆల్ ఖయిదా దాడి చేసిన విషయం తెలిసిందే. విమానాలతో డబ్ల్యూటీసీ ట్విన్ టవర్స్‌ను పేల్చేశారు. ఆ ఘటన తర్వాత లాడెన్ కోసం అమెరికా వేట ప్రారంభించింది. నెల రోజుల తర్వాత తోరాబోరా గుహల్లో లాడెన్ ఉన్నట్లు గుర్తించామని మాజీ సీఐఏ అధికారి తెలిపారు. సెంట్రల్ కమాండ్ లో పనిచేస్తున్న ట్రాన్స్‌లేటర్ వాస్తవానికి ఓ ఆల్‌ఖయిదా వ్యక్తిని అని ఆలస్యంగా గుర్తించామన్నారు. గుహల నుంచి బయటకు రావాలని లాడెన్‌కు వార్నింగ్ ఇచ్చామని, కానీ వాళ్లు సాయంత్రం వరకు టైం అడిగారన్నారు. మహిళలు, పిల్లలను బయటకు పంపేందుకు ఆ సమయం కావాలన్నారు. ఆ ఐడియాకు ఓకే చెప్పాలని ట్రాన్స్‌లేటర్ ఒప్పించినట్లు తెలిపారు. అయితే మారువేషంలో ఆడ దుస్తులు ధరించిన బిన్ లాడెన్ అక్కడ నుంచి ఆ చీకట్లో పాకిస్థాన్‌కు పరారీ అయినట్లు సీఐఏ ఆఫీసర్ తెలిపారు. తెల్లవారేసరికి ఆఫ్ఘన్ గుహల్లో ఎవరూ లేరని, వాళ్లంతా పరారీ అయ్యారని, అందు వల్లే తమ పోరాటాన్ని పాకిస్థాన్‌కు తరలించాల్సి వచ్చిందన్నారు. అయితే మే 2011లో ఒసామా బిన్ లాడెన్‌ను అబోటాబాద్‌లో గుర్తించారు. అమెరికా ప్రత్యేక దళాలు అతన్ని తుదముట్టించాయి.

# ఆ సినిమా ట్రైలర్ ఫేక్.. క్లారిటీ ఇచ్చిన అక్షయ్ కుమార్!



అక్షయ్ కుమార్ తాజాగా తనపై సృష్టించబడిన ఒక ఫేక్ వీడియో గురించి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా స్పందిస్తూ..” అదంతా ఫేక్..ఎవరు నమ్మకండి” అంటూ అసలు విషయాన్ని బయట పెట్టారు. మరి ఇంతకీ అక్షయ్ కుమార్ కి సంబంధించిన ఆ ఫేక్ వీడియో ఏంటి.. ? అక్షయ్ కుమార్ దానిపై ఏ విధంగా క్లారిటీ ఇచ్చారు? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో యూట్యూబ్లో,సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ గా మారడంతో దీనిపై తాజాగా స్పందించారు అక్షయ్ కుమార్.. “నేను వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు చక్కర్లు కొడుతున్న వీడియో పూర్తిగా ఫేక్ అని, అది ఏఐ ద్వారా రూపొందించబడింది.ఈ వీడియోని ఎవరు నమ్మకండి” అంటూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అక్షయ్ కుమార్ తన పోస్టులో ఏం రాసుకొచ్చారు అనే విషయాన్నికొస్తే.. “ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో నా గురించి ఒక ఫేక్ వీడియో వైరల్ అవుతోంది. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్టు ఓ సినిమా ట్రైలర్ అంటూ రిలీజ్ చేసిన ఏఐ జనరేటెడ్ వీడియోలు చూశాను. ఇలాంటి వీడియోలన్నీ నకిలీవి.. అదంతా ఏఐ ఉపయోగించి సృష్టించబడ్డాయి. మరో దారుణం ఏంటంటే.. కొన్ని వార్త ఛానల్స్ అయితే ఇవి ఏఐ ద్వారా క్రియేట్ చేసినవా.. లేక నిజమేనా అని నమ్మకుండానే వాటిని వైరల్ చేస్తున్నారు.. ప్రస్తుత కాలంలో ఈ మోసపూరితమైన తప్పుదారి పట్టించే కంటెంట్ ఏఐ ద్వారా చాలా వేగంగా సృష్టించబడుతుంది.. ఏదైనా సమాచారం వస్తే అది నిజమని ధృవీకరించిన తర్వాత మాత్రమే వాటిని మీడియా ఛానల్ ప్రచురించాలి అని నేను ఆ మీడియా సంస్థలను హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాను” అంటూ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు.. ఇక అక్షయ్ కుమార్ పెట్టిన పోస్ట్ తో అది ఏఐ వీడియో అని అందరికీ క్లారిటీ వచ్చింది.. అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! ఇక అక్షయ్ కుమార్ నటించిన తాజా మూవీ జాలి ఎల్ఎల్బి-3..ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. సుభాష్ కపూర్ డైరెక్షన్ చేసిన ఈ సినిమా కోర్టు రూమ్ కామెడీ డ్రామా జానర్ లో తెరకెక్కుతోంది.. ఈ మూవీ జాలి ఎల్ఎల్బి సిరీస్ మూడో భాగం.. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ అర్షద్ వార్సీ, సౌరబ్ శుక్లా, అమృత్ రావులు ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక త్వరలోనే ఇది ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఏది ఏమైనా అక్షయ్ కుమార్ పై ఇలాంటి ఫేక్ వీడియోలు క్రియేట్ చేయడంతో ఆయన అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే ఏకంగా.. ఏఐ జనరేటర్ వీడియో అయినా చాలా బాగా చేశారు కదా భయ్యా అంటూ కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం.

టాలీవుడ్ లో గత కొన్ని సినిమాలుగా ఏ సినిమాకీ లేని హైప్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఓజి సినిమాకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ సినిమా అని ఏ ముహూర్తాన అనౌన్స్‌మెంట్ వచ్చిందో కానీ అప్పట్నుంచే ఆ సినిమాపై అందరికీ భారీగా అంచనాలు పెరిగిపోయాయి. అసలే పవన్ ప్రాపర్ కమర్షియల్ మూవీ చేసి చాలా కాలమవుతుండగా, ఇప్పుడు ఓజి అలానే తెరకెక్కడం ఫ్యాన్స్ కు మొదటి నుంచి మంచి కిక్కిస్తూ వచ్చింది. సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! కాస్త ఆలస్యంగా రిలీజైన ఓజి ట్రైలర్ సెప్టెంబర్ 25న ఓజి రిలీజ్ కానుంది. విడుదల దగ్గర పడుతున్న నేపథ్యంలో రీసెంట్ గా మేకర్స్ ఓజి ట్రైలర్ ను రిలీజ్ చేశారు. చెప్పిన టైమ్ కు ఓజి ట్రైలర్ రిలీజ్ కాకపోవడంతో అసలు ట్రైలర్ లేకుండా నేరుగా థియేటర్లో సినిమా చూడటమే అని అందరూ ఫిక్సై పోయి ట్రైలర్ పై ఆశలు వదులుకున్న టైమ్ లో మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ఓజి ట్రైలర్ ను డీకోడ్ చేస్తున్న నెటిజన్లు రిలయన్స్ లో రెండు సంచలనాలు! ట్రైలర్ రిలీజ్ చేయడం ఆలస్యం.. ఫ్యాన్స్ దాన్ని ఫ్రేమ్స్ గా విడదీసి విశ్లేషించి, రకరకాల యాంగిల్స్ లో చూసి సినిమాలోని సీక్రెట్స్ ను బయటపెట్టే ప్రయత్నం చేశారు. నెటిజన్ల విశ్లేషణలో భాగంగా వారికో హింట్ దొరికింది. అదే వాజి ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ అనే బోర్డ్. షిప్ యార్డ్ కంటైనర్ మీద ఈ బోర్డు చూసి ఓజికి, సాహో సినిమాకీ లింక్ ఉందని అంటుంటే, ఇంకొందరు ఏకంగా స్టోరీలు అల్లేస్తున్నారు. మరికొందరైతే ఇంకో అడుగు ముందుకేసి ఈ సినిమాలో ప్రభాస్ క్యామియో కూడా ఉంటుందని వార్తలు పుట్టిస్తున్నారు. అయితే మొదట్నుంచి కూడా సుజిత్ గత సినిమా సాహోకీ, ఓజితో లింక్ ఉందని, సుజిత్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగానే సుజిత్ ఓజిని తెరకెక్కించారని వార్తలు వినిపించాయి. అయిత్ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, ఓజికి, సాహోకి లింక్ ఉందనే తెలుస్తోంది. కాకపోతే ఓజిలో ప్రభాస్ కానీ ఆ సినిమాలోని ఏ పాత్రా క్యామియో కానీ ఉండదని అంటున్నారు. ఒకవేళ ఈ వార్త నిజమై, సుజిత్ ఓజి, సాహో మధ్య లింక్ పెడితే మాత్రం ఓజి కలెక్షన్ల పరంపరను ఆపడం కష్టమే అవుతుంది. సెప్టెంబర్ 24వ తేదీ రాత్రి 9 గంటల నుంచే ఓజికి ప్రీమియర్లు వేయడానికి మేకర్స్ ప్లాన్ చేసుకుంటున్న విషయం తెలిసిందే.

## అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు!



# ఫలించిన ప్రేక్షకుల డిమాండ్.. మిరాయ్ లో వైబ్ సాంగ్.. మేకర్స్ ప్రకటన!



కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన మూవీ మిరాయ్. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 5న విడుదలై ఎంత మంచి రెస్పాన్స్ దక్కించుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా చూసిన చాలామంది ప్రేక్షకులు పూనకం వచ్చినట్లు సినిమా బ్లాక్ బస్టర్.. ఎక్స్ట్రాడినరీ..అంటూ ఫస్ట్ షో తోనే రివ్యూలు ఇచ్చేశారు. అంతేకాదు ఒక యంగ్ హీరో,యంగ్ డైరెక్టర్ ఇంత గొప్ప సినిమా చేయడం నిజంగా అద్భుతమే అని రివ్యూ కూడా ఇచ్చారు. అలాగే ఇందులో విలన్ గా నటించిన మంచు మనోజ్ యాక్టింగ్ కి కూడా మంచి మార్కులే పడ్డాయి.అలా మిరాయ్ మూవీని ఎంతోమంది ఆదరించారు. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అయితే మిరాయ్ మూవీ చూసి అందరూ ఎంతో హ్యాపీగా ఫీల్ అయినప్పటికీ ఒక విషయంలో మాత్రం చాలా బాధతో థియేటర్ల నుండి బయటకు వచ్చారు.ఆ ఒక్కటి ఉంటే సినిమా నెక్స్ట్ లెవెల్ అని తమ అభిప్రాయాలు పంచుకున్నారు. మరి ఇంతకీ ఆ ఒక్కటి ఏంటంటే .. “వైబ్ ఉందిలే” సాంగ్.. మిరాయ్ సినిమా విడుదలకు ముందే వైబ్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాట మిరాయ్ మూవీకి పెద్ద ప్లస్ అయింది. ఎక్కడ చూసినా కూడా వైబ్ ఉందిలే పిల్లా అనే పాటనే మారుమ్రోగిపోయింది. అలా విడుదలకు ముందే అందరి నోళ్లలో నానిన వైబ్ ఉందిలే పిల్లా అనే పాట ఫుల్ వీడియోని థియేటర్లలో చూడొచ్చని ఫ్యాన్స్ ఎంతగానో ఎగ్జైట్ అయ్యారు. కానీ తీరా థియేటర్లకు వెళ్లి చూసిన అభిమానులకి నిరాశే కలిగింది. ఎందుకంటే ఈ సినిమా నిడివి ఎక్కువ ఉండడం వల్ల ఇందులో నుండి వైబ్ ఉందిలే పిల్లా పాటను చిత్ర యూనిట్ తొలగించేసింది. అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! దాంతో సినిమా చూసిన ప్రేక్షకులు అంతా బాగానే ఉంది కానీ వైబ్ ఉందిలే పిల్లా పాట ఉంటే మరింత బాగుండు అంటూ కామెంట్ చేశారు. అయితే ఇది ఒకరిద్దరు చెప్పిన మాటలు అయితే కాదు. ప్రపంచవ్యాప్తంగా సినిమా చూసిన వాళ్ళందరూ వైబ్ ఉందిలే పిల్లా పాట సినిమాలో యాడ్ చేస్తే బాగుండు అని కోరుకున్నారు. దీంతో ప్రేక్షకుల డిమాండ్ మేరకు ఈ సినిమాలో తాజాగా వైబ్ ఉందిలే పిల్లా అనే సాంగ్ ని యాడ్ చేశారు చిత్ర యూనిట్. తాజాగా దీనికి సంబంధించి విషయాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. %ూశ్రీంశీ =ఝు౦% - సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! “మీరు ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైబ్ వచ్చేసింది.చాట్ బస్టర్ వైబ్ ఉంది పాట ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చేసింది.. బిగ్ స్క్రీన్ పై మిరాయ్ మూవీని చూస్తున్న వాళ్ళందరూ ఈ వైబ్ ఉంది పాటని ఎంజాయ్ చేయండి”.. అన్నట్లుగా మేకర్స్ పోస్ట్ పెట్టారు. అలా మిరాయ్ మూవీలో వైబ్ ఉందిలే పిల్లా అనే పాట ఈరోజు నుండి థియేటర్లలో యాడ్ చేస్తున్నట్టు మేకర్స్ అఫీషియల్ గా ప్రకటించారు.దీంతో ఈ విషయం తెలిసిన ఫ్యాన్స్ తెగ సంబర పడిపోతున్నారు. అంతేకాదు ఇప్పటికే మిరాయ్ సినిమా చూసిన చాలా మంది ప్రేక్షకులు మళ్లీ వైబ్ ఉందిలే పిల్లా పాట చూడడం కోసమైనా టికెట్లు బుక్ చేసుకొని.. ఈ పాట ను థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ పొందడం కోసం మళ్ళీ థియేటర్లకు క్యూలు కడుతున్నారు.

# మామ్ అయిన తర్వాత మొదటి చిత్రం!



బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన తర్వాత మునుపటి లా స్పీడ్ గా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. అటుపై బేబి జన్మించడంతో పాపాయికే ఎక్కువ సమయం కేటాయించింది. వెండి తెరపై సోనమ్ కపూర్ కనిపించి రెండేళ్లు అవుతుంది. బ్లైండ్ తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమైంది. క్యామియో పాత్రల్లో కూడా కనిపించలేదు. పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కే బాండ్ అయింది. మరి ఇక అమ్మడు సినిమాలు చేయదా? నటనకు రిటైర్మెంట్ ఇచ్చేసిందా? అంటే అబ్బే అలాంటిదేమీ లేదంటూ తాజా అప్ డేట్ అందించింది. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? కుమారుడి కోసమే సమయమంతా: ఈ గ్యాప్ కి గల కారణాన్ని రివీల్ చేసింది. బలమైన పాత్రల్లో మాత్రమే కనిపించాలనే కారణంగానే దూరంగా ఉన్నట్లు తెలిపింది. కొంత కాలం విరామం వచ్చినంత మాత్రాన ఎంపికల్లో ఎలాంటి తేడా ఉండదని స్పష్టం చేసింది. తల్లిగా వీలైనంనంత సమయాన్ని కుమారుడి కోసం కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జీవితంలో అవి ఎంతో అద్భుతమైన క్షణాలుగా భావించానంది. సినిమాలకు దూరమైనా ఈ అనుభూతి మాత్రం ఎంతో గొప్పగా ఉందంది. ఈ దశ తనని మరింత బలంగా మార్చిందన్నారు. %ూశ్రీంశీ =ఝు౦% - అదే జరిగితే ఓజిని ఆపడం ఎవరి వల్లా కాదు! సినిమా వివరాలు గోప్యంగా సహనంతో ఉండటం నేర్పించింది. నాలో బలహీనతలు తెలుసుకోవడానికి ఇది సరైన సమయంగా అనిపించింది. మళ్లీ కెమెరా ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాను. అమ్మ అయిన తర్వాత నా తొలి చిత్రం ఇదే ఏడాది ఆఖర్లో ప్రారంభమవుతుందని వెల్లడించింది. దీంతో సోనమ్ కపూర్ కంబ్యాక్ అధికారికంగా కన్ఫమ్ అయింది. అయితే ఆ సినిమా ఏంటి? ఏ హీరో సరసన నటిస్తుంది? దర్శకుడు ఎవరు? నిర్మాణ సంస్థ ఇలాంటి వివరాలేవి రివీల్ చేయలేదు. వాటి ప్రకటనకు ఇది సరైన సమయం గా భావించలేదు. అతి త్వరలోనే ఆ వివరాలు కూడా బయటకు వచ్చే అవకాశం ఉంది. సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది! తండ్రికి తగ్గ తనయగా: అనీల్ కపూర్ వారసురాలిగా సోనమ్ కపూర్ బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అటుపై ప్రేమ్ రతన్ ధన్ పాయో%-, -%వీర్ ది వెడ్డింగ్%-, -%ప్యాడ్ మాన్%-% లాంటి ఎన్నో చిత్రాల్లో నటించి హిట్లు అందుకుంది. నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకుంది. కెరీర్ పీక్స్ లో ఉండగానే వివాహం చేసుకుంది. అటుపై బిడ్డ పుట్టడం అన్నీ అమ్మడి కెరీర్ లో వేగంగా జరిగిపోయాయి.

# సహనటుడితో జాన్వీ సరసంగా.. ఆ చీర ప్రత్యేకతే అది!







అందమైన చీర రవికెలో హృదయాలను కొల్లగొట్టడంలో క్లాసిక్ డే నటీమణులకు ఉన్న ప్రత్యేకతే వేరు. ఆ రోజుల్లో చీరకు ప్రాధాన్యత అధికం. చాలా మంది సీనియర్ నటీమణుల బాటలో శ్రీదేవి కూడా చీర ధరించి ఎక్కువగా వేదికలపై ప్రత్యేకంగా కనిపించేవారు. చీరలో శ్రీదేవి అందం, అభినయం గురించి ఎక్కువగా యువతరం వర్ణించడంలో బిజీగా ఉండేది. ఇటీవల హోంబౌండ్ సినిమాను 2026 ఆస్కార్స్ లో ప్రమోట్ చేస్తున్న సమయంలో కొలీగ్ జిమ్ సరాఫ్ తో కలిసి కనిపించింది.. ఆ సమయంలో కళ్లన్నీ జాన్వీ కపూర్ ధరించిన నావీ బ్లూ శారీపైనే. చీరలో జాన్వీ ఎంతో మగ్ధ మనోహరంగా కనిపించింది. ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా? అయితే ఈ చీరకు ఓ ప్రత్యేకత ఉంది. ఇద చీరలో జాన్వీ తల్లిగారైన శ్రీదేవి 2017లో విరాట్ కోహ్లీ- అనుష్క శర్మ జంట విందు కార్యక్రమంలో కనిపించారు. ఇప్పుడు మళ్లీ ఆ చీరను ధరించి హోంబౌండ్ ఈవెంట్ కి రావడం ఆసక్తిని కలిగించింది. జాన్వీ కపూర్ వీలున్న ప్రతి వేదికపైనా మామ్ శ్రీదేవిని గుర్తు చేస్తూనే ఉంది. సందర్భానుసారం తన తల్లిగారిని స్ఫురణకు తెచ్చుకునేలా అభిమానులకు రిమైండ్ చేస్తోంది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోంబౌండ్ కి క్రిటిక్స్ నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ఆస్కార్ బరిలో ఈ చిత్రం అవార్డును కొల్లగొట్టాలని జాన్వీ అభిమానులు కోరుకుంటున్నారు. ఓ గ్రామానికి చెందిన ఇద్దరు బాల్య స్నేహితులు పోలీసులు కావాలని కలలు కంటారు. కానీ కులమతాల కారణంగా ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు? అనే సామాజిక ఇతివృత్తం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈనెల 26న ఈ చిత్రం విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559